# ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

సంపుటి: 02 | సంచిక: 45 | ఎడిటర్: మేనం శ్యామ్ | బుధవారం 02-09-2026 | పేజీలు: 10


## సిరా చుక్క

నిజాయితీ దారిలో నిందలెక్కువ,
నడిచే ప్రతి అడుగులో కష్టాలెక్కువ...
అయినా నిజాన్ని వదలని మనసుకు
కాలం ఎప్పటికీ అన్యాయం చేయదు.
బాధలు ఎన్నున్నా భరించు...
ఎందుకంటే...నిజం నడక నెమ్మదైనా,
గమ్యం మాత్రం ఎప్పుడూ గెలుపే!
ఎన్ని నిందలైనాఓ రోజు నిజం ముందు
తలవంచడం ఖాయం...
చీకటి ఎంతైనా తొలగిపోతుంది.
ఆలస్యమైనా సరే...
మంచి రోజులు రావడం ఖాయం!

– అరుణ్ రెడ్డి పన్నాల.., జర్నలిస్ట్ వికారాబాద్

# సికింద్రాబాద్ మద్రాస్ రెజిమెంట్‌లో భారీ ఆయుధాల చోరీ

- కట్టుదిట్టమైన భద్రత మధ్య ఆయుధాగారంలోకి చొరబాటు
- AK సిరీస్ రైఫిళ్లు, పిస్టల్స్, INSAS మాయం
- ఆర్మీ ఫిర్యాదుతో బొల్లారం పోలీసుల కేసు
- అంతర్గత దర్యాప్తుతో పాటు పోలీసుల ప్రత్యేక విచారణ
- ఇన్‌సైడ్ హ్యాండ్‌పై అనుమానాలు
- గార్డులు, సిబ్బంది, స్టోరేజ్‌కు యాక్సెస్ ఉన్న వారిని ప్రశ్నిస్తున్న అధికారులు

**ప్రజావాయిస్, హైదరాబాద్:** దేశ రక్షణకు సంబంధించిన అత్యంత కీలకమైన సైనిక స్థావరాల్లో ఒకటైన సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని మద్రాస్ రెజిమెంట్‌లో భారీగా ఆయుధాలు గల్లంతైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆర్మీ ప్రాంగణంలోని ఆయుధాల నిల్వ గది తాళాలు, తలుపులు ధ్వంసమైన స్థితిలో కనిపించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అనంతరం తనిఖీలు చేపట్టిన ఆర్మీ అధికారులు ఆయుధాలు, మ్యాగజైన్లు, మందుగుండు సామగ్రి గల్లంతైనట్లు గుర్తించి బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఆయుధాగారం తాళాలు ధ్వంసం

### ఎన్ని ఆయుధాలు మాయమయ్యాయి?

ప్రాథమిక సమాచారంలో మొత్తం 12 ఆయుధాలు గల్లంతైనట్లు అధికారులు గుర్తించినట్లు పలు రిపోర్టులు పేర్కొంటున్నాయి. అయితే ఆయుధాల వారీగా అందుబాటులో ఉన్న వివరాల్లో కొంత వ్యత్యాసం ఉంది. Indian Express ప్రకారం నాలుగు AK-47 రైఫిళ్లు, ఆరు పిస్టల్స్, ఒక INSAS రైఫిల్ కలిపి 11 ఆయుధాలు చోరీకి గురైనట్లు పేర్కొంది. మరో పోలీసు ఫిర్యాదు ఆధారిత వివరాల్లో ఐదు అసాల్ట్ రైఫిళ్లు, ఏడు పిస్టల్స్, 21 మ్యాగజైన్లు, మందుగుండు సామగ్రి గల్లంతైనట్లు సమాచారం ఉంది. ఈ లెక్కలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

ఆగస్టు 30న చివరిసారిగా ఆయుధాల లెక్కలు నమోదు చేసినట్లు సమాచారం. ఆ తర్వాత ఆగస్టు 31న ఆయుధాల నిల్వ ప్రాంతాన్ని అధికారులు పరిశీలించగా తాళాలు, స్టోరేజ్ బాక్సులు ధ్వంసమైనట్లు గుర్తించారు. గల్లంతైన ఆయుధాల విషయం వెలుగులోకి రావడంతో ఆర్మీ అధికారులు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, ప్రాంగణాన్ని భద్రపరిచి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### ఇన్‌సైడ్ హ్యాండ్‌పై ఎందుకు అనుమానం?

ఇది సాధారణ చోరీ కాదనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. కంటోన్మెంట్‌లోని ఆయుధాల నిల్వ ప్రాంతానికి సాధారణ వ్యక్తులకు ప్రవేశం ఉండదని అధికారులు చెబుతున్నారు. దీంతో బయట వ్యక్తులు లోపలికి వచ్చి ఆయుధాలను ఎత్తుకెళ్లారా? లేక అక్కడి భద్రతా వ్యవస్థ, ఆయుధాల నిల్వ విధానం గురించి పూర్తిగా తెలిసిన వ్యక్తులే ఈ చోరీకి పాల్పడ్డారా? అన్న కోణాల్లో దర్యాప్తు జరుగుతోంది.పోలీసులు ఇప్పటికే స్టోరేజ్ ప్రాంతానికి ఇటీవలి రోజుల్లో యాక్సెస్ ఉన్న సిబ్బంది, గార్డులు, ఇతర అనుమతిపొందిన వ్యక్తుల వివరాలను పరిశీలిస్తున్నారు. CCTV ఫుటేజ్, ఎంట్రీ-ఎగ్జిట్ రికార్డులు, డ్యూటీ వివరాలు, ఆయుధాల లెక్కల రిజిస్టర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు ఎవరి ప్రమేయాన్ని పోలీసులు అధికారికంగా నిర్ధారించలేదు.

### భారీగా మందుగుండు సామగ్రి కూడా గల్లంతు?

ఆయుధాలతో పాటు మందుగుండు సామగ్రి కూడా గల్లంతైనట్లు పలు నివేదికలు వెల్లడించాయి. NDTV నివేదిక ప్రకారం

మిగతా 2లో

## ఖాకీకి అవినీతి మచ్చ!

- రూ.10 వేల లంచం తీసుకుంటూ టోలిచౌక్ ఎస్ఐ పట్టివేత
- పాస్‌పోర్టు సీజ్ చేయొద్దంటూ వచ్చిన విజ్ఞప్తికి డబ్బుల డిమాండ్
- పక్కా స్కెచ్‌తో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులురెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని నాంపల్లి కోర్టులో హాజరు

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో లంచం తీసుకుంటూ ఓ పోలీసు అధికారి ఏసీబీకి చిక్కిన ఘటన కలకలం రేపింది. గోల్కొండ జోన్ పరిధిలోని టోలిచౌక్ ఎస్ఐ పాండు నాయక్ రూ.10 వేల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు విషయంలో తనపై కేసు నమోదు చేయవద్దని, పాస్‌పోర్టును సీజ్ చేయకుండా చూడాలని ఫిర్యాదుదారుడు ఎస్ఐను కోరినట్లు సమాచారం. ఇందుకు ప్రతిగా ఎస్ఐ లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు నగదు అందజేస్తుండగా పక్కా ప్రణాళికతో దాడి చేసిన అధికారులు ఎస్ఐను పట్టుకున్నారు. అనంతరం అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచినట్లు అధికారులు తెలిపారు. పోలీసు శాఖలో ప్రజలకు సేవ చేయాల్సిన అధికారి లంచం కేసులో పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు ఊరట.!

- సింగిల్ బెంచ్ ఆదేశాలపై డివిజన్ బెంచ్ స్టే
- హైడ్రా కమిషనర్‌గా కొనసాగేందుకు తాత్కాలికంగా గ్రీన్‌సిగ్నల్
- కమిషనర్ పదవిపై నెలకొన్న ఉత్కంఠకు ప్రస్తుతానికి తెర
- తదుపరి విచారణ నవంబర్ 3న.. తుది నిర్ణయంపై ఆసక్తి

2లో




# కల్యాణలక్ష్మి.. షాదీముబారక్‌కు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

- మధ్యంతర స్టే ఎత్తివేసిన డివిజన్ బెంచ్.. సర్కారుకు ఊరట
- అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే ప్రక్రియకు మార్గం
- వివాహ సాయం కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద కుటుంబాలకు భారీ ఊరట
- 2014 నుంచి అమల్లో ఉన్న పథకాలపై సింగిల్ బెంచ్ స్టే
- సర్కారు అప్పీల్‌తో తొలగిన అడ్డంకి




**ప్రజా వాయిస్,హైదరాబాద్:** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఈ పథకాల అమలుపై సింగిల్ బెంచ్ విధించిన మధ్యంతర స్టేను హైకోర్టు డివిజన్ బెంచ్ మంగళవారం ఎత్తివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే ప్రక్రియను కొనసాగించేందుకు మార్గం సుగమమైంది. వివాహ సాయం కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద కుటుంబాలకు ఈ పరిణామం భారీ ఊరటనిచ్చింది.

### స్టేకు బ్రేక్.. సర్కారుకు గ్రీన్‌సిగ్నల్

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి ప్రభుత్వం జారీ చేసిన ఎనిమిది జీవోలను న్యాయవాది విజయ్ గోపాల్ హైకోర్టులో సవాల్ చేశారు. ఈ పథకాలకు చట్టపరమైన, శాసనపరమైన ఆధారం లేదంటూ ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పిటిషన్‌పై విచారణ జరిపిన సింగిల్ జడ్జి జస్టిస్ ఎన్.వి. శ్రవణ్‌కుమార్ ఆగస్టు 12న సంబంధిత జీవోల అమలుపై మధ్యంతర స్టే విధించారు.ఈ ఆదేశాలతో పథకాల అమలుపై తాత్కాలికంగా ప్రతిష్టంభన ఏర్పడింది. దీనిని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. అప్పీల్‌కు రెగ్యులర్ నంబర్ కేటాయించే విషయంలో రిజిస్ట్రీ అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌ల ధర్మాసనం వాటిని తోసిపుచ్చింది. అప్పీల్‌కు రెగ్యులర్ నంబర్ కేటాయించాలని ఆదేశించింది.

మిగతా 2లో

## తార్నాకలో హై టెన్షన్.. బీజేపీ చీఫ్ అరెస్ట్.!

- నల్లగొండకు బయలుదేరిన రామచందర్‌రావును అడ్డుకున్న పోలీసులు
- తొలుత హౌస్ అరెస్ట్.. బయటకు రాగానే అదుపులోకి తీసుకుని గాంధీ నగర్ పీఎస్‌కు తరలింపు
- జిల్లా అధ్యక్షుడు వర్షిత్ ఇంటిపై దాడి నేపథ్యంలో కుటుంబాన్ని పరామర్శించేందుకు యత్నం
- పరామర్శకు వెళ్తే అరెస్టు చేస్తారా?'
- పోలీసుల తీరుపై రాష్ట్ర అధ్యక్షుడి ఫైర్
- 'కాంగ్రెస్ పతనానికి దగ్గరలో ఉంది
- నిర్బంధాలతో బీజేపీ పోరాటాన్ని ఆపలేరు'
- రామచందర్‌రావు అరెస్టుపై బండి సంజయ్ ఆగ్రహం..
- దాడులు చేసేవారినే కాపాడుతారా?'

2లో

## ఢిల్లీ భేటీతో తెలంగాణ కాంగ్రెస్‌లో హైటెన్షన్

- కొండా సురేఖపై వేటు తప్పదా?
- కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ వన్ టు వన్.. తెర వెనుక ఏం జరుగుతోంది?



**ప్రజా వాయిస్ ప్రత్యేక ప్రతినిధి,న్యూఢిల్లీ.** తెలంగాణ కాంగ్రెస్‌లో ఒక్కసారిగా రాజకీయ ఉత్కంఠ పెరిగింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ కీలక నేత కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కావడం ఇప్పుడు హస్తం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణ ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి సీఎం స్వయంగా కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లడం, అక్కడ సుదీర్ఘంగా వన్ టు వన్ చర్చలు జరపడం వెనుక అసలు కథేంటన్న దానిపై కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

### క్రమశిక్షణా నివేదిక.. ఢిల్లీలో 'క్లైమాక్స్'?

తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల చోటుచేసుకున్న వరుస వివాదాలు ఇప్పుడు అధిష్టానం టేబుల్‌పైకి చేరినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ కుటుంబానికి సంబంధించిన వ్యాఖ్యలు, వాటి చుట్టూ నెలకొన్న రాజకీయ దుమారం, పార్టీలో పెరిగిన అసంతృప్తిపై సీఎం తన అభిప్రాయాలను అధిష్టానానికి వివరించినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.క్రమశిక్షణ విషయంలో రాజీపడకూడదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో కొండా సురేఖ వ్యవహారంపై అధిష్టానం ఏం నిర్ణయిస్తుందన్నది ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది. మంత్రి పదవికి ఎసరు వస్తుందా? షోకాజ్ నోటీసుతో సరిపెడతారా? లేక వివరణ తీసుకుని వివాదానికి తెరదించుతారా? అనే చర్చ జోరందుకుంది.

### చిన్నారెడ్డి ఎపిసోడ్ కూడా తెరపైకి?


ఇదే సమయంలో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఆయన వ్యాఖ్యలపై పార్టీలో వ్యక్తమైన అభ్యంతరాలు, వాటి ప్రభావం తదితర అంశాలపై కూడా ఢిల్లీ పెద్దలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.ఒకవైపు మంత్రివర్గానికి సంబంధించిన వివాదం.. మరోవైపు పార్టీ నేతల వ్యాఖ్యలపై అసంతృప్తి.. ఇంకోవైపు క్రమశిక్షణ అంశం.. ఇలా మూడు కోణాల్లో తెలంగాణ కాంగ్రెస్

మిగతా 2లో

## బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగింది.!

- 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై చాణక్య స్ట్రాటజీస్ సంచలన సర్వే
- 53% మంది మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారట
- రేవంత్ సొంత జిల్లాలోనే 8వ స్థానం.. కేటీఆర్, హరీశ్‌రావులకు టాప్ ర్యాంకులు
- ఖమ్మం, నల్గొండ, వరంగల్‌లో బీఆర్ఎస్ హవా.. 20 సీట్లలో ఆధిక్యం
- యువతలో బీఆర్ఎస్‌కు పెరిగిన ఆదరణ.. కాంగ్రెస్ సోషల్ మీడియాకు ఎదురుదెబ్బ

2లో




## ఉద్యోగం నుంచి రాజకీయాల దాకా.. మల్లన్నను నిలదీసిన జెన్‌జీ

- యువత ప్రశ్నలకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సూటి సమాధానాలు
- విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం, సోషల్ మీడియా, సామాజిక న్యాయంపై ముఖాముఖి చర్చ



ప్రజావాయిస్, నల్లగొండ.యువత సమస్యలు, ఆలోచనలు, భవిష్యత్ లక్ష్యాలను నేరుగా తెలుసుకోవడంతో పాటు వారిని రాజకీయ, సామాజిక అంశాలపై చైతన్య పరిచే లక్ష్యంతో నల్లగొండలో జెన్‌జీ యువతతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టీఆర్‌పీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువత మల్లన్నను నేరుగా ప్రశ్నించారు. విద్య, ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత, సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, సోషల్ మీడియా ప్రభావం, భవిష్యత్ రాజకీయాలపై యువత తమ అభిప్రాయాలను వెల్లడించింది.

### యువత కోసం మూడు ప్రాధాన్యతలు

వచ్చే ఐదేళ్లలో యువత కోసం ఏం చేసి చూపిస్తారని అడిగిన ప్రశ్నకు.. నాణ్యమైన విద్య, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని మల్లన్న అన్నారు. ఉద్యోగాల కోసం యువత ప్రభుత్వాల చుట్టూ తిరిగే పరిస్థితి

మిగతా 2లో

# ఢిల్లీ భేటీతో తెలంగాణ కాంగ్రెస్‌లో హైటెన్షన్

**మొదటి పేజీ తరువాయి**

వ్యవహారం ఢిల్లీకి చేరినట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.



**రేపటి భేటీలపై భారీ అంచనాలు**

బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఏఐసీసీ పెద్దలను కలవనున్న నేపథ్యంలో ఉత్కంఠ మరింత పెరిగింది. మరోవైపు మంత్రి కొండా సురేఖ కూడా తన వివరణ ఇచ్చేందుకు ఢిల్లీకి చేరుకోవడం పరిణామాలకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది.అంటే.. ఢిల్లీ వేదికగా ఒక్కొక్కరి వాదన, అధిష్టానం ముందు ఒక్కొక్కరి వివరణ! చివరకు ఎవరి వాదన బలపడుతుంది? ఎవరి భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయం వెలువడుతుంది? అన్నది ఇప్పుడు కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది.

**కేబినెట్‌లో మార్పులపై ఊహాగానాలు**

ఈ వరుస భేటీల నేపథ్యంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కూడా రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఇప్పటివరకు కేబినెట్‌లో మార్పులపై అధికారికంగా ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. కేవలం ఒక వివాదాన్ని పరిష్కరించేందుకే ఈ సమావేశాలా? లేక పార్టీలో మరింత పెద్ద స్థాయి ప్రక్షాళనకు ఇది ముందుమాటా? అన్నదే ఇప్పుడు ఆసక్తికర ప్రశ్న..రేవంత్–వేణుగోపాల్ భేటీకి కొనసాగింపుగా జరగనున్న ఢిల్లీ సమావేశాలు తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలకు కీలక మలుపుగా మారే అవకాశముంది. కొండా సురేఖ విషయంలో అధిష్టానం కఠినంగా వ్యవహరిస్తుందా? చిన్నారెడ్డి వ్యాఖ్యలపై చర్చ ఉంటుందా? కేబినెట్‌లో మార్పులపై గ్రీన్ సిగ్నల్ వస్తుందా? లేక అందరికీ హెచ్చరికలు జారీ చేసి వివాదాలకు ముగింపు పలుకుతారా?ఈ ప్రశ్నలకు బుధవారం జరిగే వరుస భేటీల తర్వాతే సమాధానం దొరికే అవకాశం ఉంది.ఢిల్లీ నుంచి వచ్చే ఒక్క నిర్ణయం.. తెలంగాణ కాంగ్రెస్‌లో సమీకరణాలను మార్చేంత ప్రభావం చూపుతుందా? ఇప్పుడు అందరి చూపూ ఏఐసీసీ వైపే!

# తార్నాకలో హై టెన్షన్.. బీజేపీ చీఫ్ అరెస్ట్.!

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వర్షిత్ ఇంటిపై దాడి వ్యవహారం రాజకీయంగా వేడెక్కింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు నల్లగొండకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడంతో తార్నాకలో మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. తొలుత ఆయనను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు.. బయటకు వచ్చి నల్లగొండకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో అదుపులోకి తీసుకుని గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.రామచందర్‌రావు అరెస్టు విషయం తెలియడంతో బీజేపీ శ్రేణులు అక్కడికి చేరుకోవడంతో కొంతసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసుల చర్యపై రామచందర్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న తనను అడ్డుకోవడం, అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు.

**పరామర్శకు కూడా అనుమతి లేదా.?**

నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వర్షిత్, ఆయన కుటుంబంపై దాడి చేయడం దుర్మార్గమని రామచందర్‌రావు మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గతంలో పాలిటెక్నిక్ విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్లిన సందర్భంలోనూ పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఎన్ని నిర్బంధాలు, ఆంక్షలు విధించినా ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పతనానికి దగ్గరలో ఉందని విమర్శించారు.

**దాడులు చేసేవారినే కాపాడుతారా.? కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్**

రామచందర్‌రావు అరెస్టుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. బాధితులను పరామర్శించేందుకు, నిరసన తెలిపేందుకు వెళ్తున్న నాయకులను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. దాడులు చేసేవారినే కాపాడటమేనా కాంగ్రెస్ చెప్పే 'ఇందిరమ్మ రాజ్యం' అంటూ ప్రశ్నించారు.నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడి ఇంటిని ధ్వంసం చేసిన వారిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన యూత్ కాంగ్రెస్ నేతలను పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వెంటనే విడుదల చేయాలి**

రామచందర్‌రావును అక్రమంగా అరెస్టు చేశారని బండి సంజయ్ ఆరోపించారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్ముందు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వర్షిత్ ఇంటిపై దాడి ఘటన, రామచందర్‌రావు అరెస్టుతో బీజేపీ–కాంగ్రెస్ మధ్య రాజకీయ వివాదం మరింత ముదిరింది.

# ఉద్యోగం నుంచి రాజకీయాల దాకా.. మల్లన్నను నిలదీసిన జెన్‌జీ

**మొదటి పేజీ తరువాయి**

కాకుండా.. ప్రభుత్వం ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కోసం యువతను వెతికే విధంగా వ్యవస్థలో మార్పు రావాలని ఆకాంక్షించారు.

**నిరుద్యోగానికి పరిష్కారం ఏమిటి?**

చదువుకున్నా ఉద్యోగాలు దొరకక ప్రతి ఏడాది వేలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని యువత ప్రశ్నించింది. దీనికి స్పందించిన మల్లన్న.. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను సకాలంలో భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో స్థానిక యువతకు అవకాశాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం డిగ్రీ పట్టా ఉండటం సరిపోదని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతలో పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**జెండాలు మోసేవాళ్లు కాదు**

ఎన్నికల సమయంలో మాత్రమే యువతను రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారనే భావనపై విద్యార్థులు ప్రశ్నించారు. యువత కేవలం జెండాలు మోసే కార్యకర్తలుగా మిగిలిపోకుండా.. నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలని మల్లన్న పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ప్రశ్నించే తత్వం పెరగాలని, యువత రాజకీయాల్లోకి వస్తేనే వ్యవస్థలో కొత్త ఆలోచనలు వస్తాయని అన్నారు.

**సోషల్ మీడియా.. మార్పుకు ఆయుధం**

సోషల్ మీడియా ద్వారా రాజకీయ మార్పు సాధ్యమేనా అని యువత అడగగా.. సోషల్ మీడియా శక్తివంతమైన వేదిక అని మల్లన్న అన్నారు. అయితే పోస్టులు పెట్టడం, కామెంట్లు చేయడం మాత్రమే మార్పును తీసుకురాదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తం చేసే ఆలోచనలను క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటంగా మార్చినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**విమర్శలకు భయపడొద్దు**

రాజకీయాల్లోకి వస్తే వ్యక్తిగత విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కోవాల్సి వస్తుందనే భయాన్ని యువత వ్యక్తం చేసింది. ప్రశ్నించే వారికి విమర్శలు రావడం సహజమని మల్లన్న అన్నారు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తి విమర్శలకు భయపడకూడదని సూచించారు. అయితే విమర్శలు వ్యక్తిగత దూషణలుగా కాకుండా విధానాలు, ప్రజా సమస్యలపై ఉండాలని అన్నారు.

**నల్లగొండ యువతకు పిలుపు**

నల్లగొండ జిల్లా యువత చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంచుకోవాలని మల్లన్న పిలుపునిచ్చారు. తమ భవిష్యత్తు గురించి తామే ప్రశ్నించాలని, హక్కుల కోసం నిలబడాలని సూచించారు. రాజకీయాలను దూరం నుంచి చూస్తూ ఉండకుండా.. ప్రజాస్వామ్యంలో క్రియాశీలక భాగస్వాములుగా మారాలని అన్నారు.

**మీ ప్రశ్నలే ప్రజాస్వామ్యానికి బలం**

ఈ కార్యక్రమం ద్వారా యువతను రాజకీయంగా ఉపయోగించుకోవాలనుకుంటున్నారా.. లేక వారి సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యమా అని చివరగా యువత సూటిగా ప్రశ్నించింది. యువత ప్రశ్నలు వినకుండా భవిష్యత్తుపై నిర్ణయాలు తీసుకోవడం సరి కాదని మల్లన్న అన్నారు. యువత ప్రశ్నలు, ఆలోచనలు, సమస్యలను నేరుగా తెలుసుకోవడమే ఇలాంటి ముఖాముఖి కార్యక్రమాల ఉద్దేశమని స్పష్టం చేశారు. యువత ప్రశ్నించే గొంతు బలపడితేనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

# భువనగిరిలో భగ్గుమన్న రాజకీయం.!

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బీజేవైఎం దాడి.. అద్దాలు, ఫ్లెక్సీలు ధ్వంసం
- బీజేపీ ఆఫీసుపై కాంగ్రెస్ శ్రేణుల ప్రతిదాడి.. ఫర్నీచర్ ధ్వంసం
- పరస్పరం రాళ్లదాడులతో రణరంగంగా మారిన భువనగిరి.. ఒక్కసారిగా ఉద్రిక్తత
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేవైఎం తీవ్ర నినాదాలు.. నల్లరంగు చల్లిన కార్యకర్తలు
- ఇరువర్గాల ఘర్షణతో రంగంలోకి పోలీసులు.. అదనపు బలగాల మోహరింపు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది



**ప్రజా వాయిస్,భువనగిరి:** భువనగిరిలో రాజకీయ వేడి ఒక్కసారిగా తారస్థాయికి చేరింది. కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య నెలకొన్న వివాదం మంగళవారం పరస్పర దాడులకు దారితీసింది. తొలుత ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంపై బీజేవైఎం కార్యకర్తలు దాడి చేయగా.. దీనికి ప్రతిగా కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ కార్యాలయంపై దాడికి దిగడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.బీజేవైఎం కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకుని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయంపై దాడికి పాల్పడి అద్దాలు, పూలకుండీలు ధ్వంసం చేశారు. అక్కడున్న ఫ్లెక్సీలు, నేమ్‌బోర్డుపై నల్లరంగు చల్లారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

**ప్రతిగా బీజేపీ కార్యాలయంపై దాడి**

ఈ ఘటనపై ఆగ్రహించిన కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసినట్లు సమాచారం. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కొద్దిసేపటికే ఇరువర్గాలు పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో పరిస్థితి మరింత అదుపుతప్పింది.

**రంగంలోకి దిగిన పోలీసులు**

విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలాలకు చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు అదనపు బలగాలను మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. దాడులకు పాల్పడిన ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ఒక్క ఘటన.. వరుస ప్రతిదాడులు**

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడితో మొదలైన వివాదం.. కొద్దిసేపటికే బీజేపీ కార్యాలయంపై ప్రతిదాడికి దారితీయడంతో భువనగిరిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇరుపార్టీల శ్రేణులు పరస్పర దాడులకు దిగడంతో పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితి మళ్లీ అదుపుతప్పకుండా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

# సికింద్రాబాద్ మద్రాస్ రెజిమెంట్‌లో భారీ ఆయుధాల చోరీ

**మొదటి పేజీ తరువాయి**

సుమారు 19,000 రౌండ్ల మందుగుండు సామగ్రి గల్లంతైనట్లు పేర్కొంది. అయితే ఈ సంఖ్యపై అధికారికంగా పూర్తి ధృవీకరణ రావాల్సి ఉంది. మందుగుండు సామగ్రి కూడా గల్లంతై ఉంటే ఘటన తీవ్రత మరింత పెరుగుతుంది.

**ఆర్మీ అంతర్గత దర్యాప్తు**

పోలీసుల కేసుతో పాటు ఆర్మీ అధికారులు కూడా అంతర్గత దర్యాప్తు చేపట్టారు. ఆయుధాల నిల్వ, భద్రతా విధులు, ఆయుధాల లెక్కల నిర్వహణ, స్టోరేజ్ ప్రాంతానికి అనుమతి ఉన్న సిబ్బంది కదలికలపై సమగ్రంగా విచారణ చేస్తున్నారు. భద్రతా వ్యవస్థలో ఎక్కడ లోపం ఏర్పడింది? ఆయుధాలు ఎప్పుడు గల్లంతయ్యాయి? ఆయుధాల గదికి ఎవరు ప్రవేశించారు? తాళాలు ఎలా ధ్వంసమయ్యాయి? అన్న అంశాలపై దృష్టి పెట్టారు.

**పోలీసుల దర్యాప్తు రహస్యం**

గామద్రాస్ రెజిమెంట్‌కు సంబంధించిన సున్నితమైన భద్రతా అంశం కావడంతో పోలీసులు దర్యాప్తు వివరాలను బహిరంగంగా వెల్లడించడంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. బొల్లారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఉన్నతాధికారులు కూడా విచారణను పర్యవేక్షిస్తున్నారు.

**దేశ భద్రతపైనే ప్రశ్నలు**

అత్యంత భద్రతా ప్రమాణాలు అమలయ్యే ఆర్మీ స్థావరంలో ఆయుధాల నిల్వ గది వరకు చేరుకుని ఆయుధాలు, మందుగుండు సామగ్రి గల్లంతు కావడం సాధారణ చోరీగా చూడలేని పరిణామంగా మారింది. ముఖ్యంగా గల్లంతైన ఆయుధాలు బయటకు తరలించబడ్డాయా, లేక ప్రాంగణ పరిధిలోనే ఎక్కడైనా దాచారా అన్నది కూడా దర్యాప్తులో కీలక అంశంగా మారింది. గల్లంతైన ఆయుధాలు, మందుగుండు సామగ్రిని త్వరగా గుర్తించడం ఇప్పుడు పోలీసు, ఆర్మీ అధికారులకు అత్యంత కీలకంగా మారింది.ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించి ఎవరినీ నిందితులుగా అధికారికంగా ప్రకటించలేదు. ఇన్‌సైడ్ హ్యాండ్ అనుమానం దర్యాప్తులో ఉన్న ఒక కోణం మాత్రమే. CCTV, సిబ్బంది కదలికలు, ఆయుధాల రికార్డులు, ఫోరెన్సిక్ ఆధారాల ఆధారంగా అసలు ఘటన ఎలా జరిగిందన్నది తేలాల్సి ఉంది.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు ఊరట.!

**హైదరాబాద్ ప్రజా వాయిస్** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది కమిషనర్ పదవి నుంచి ఆయనను తప్పించాలంటూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాల అమలుపై డివిజన్ బెంచ్ తాత్కాలికంగా స్టే విధించింది దీంతో ప్రస్తుతానికి రంగనాథ్ హైడ్రా కమిషనర్‌గా కొనసాగేందుకు మార్గం సుగమమైంది సింగిల్ బెంచ్ ఉత్తర్వులతో నెలకొన్న అనిశ్చితికి డివిజన్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులతో తాత్కాలికంగా తెరపడిందిహైడ్రా వంటి కీలక సంస్థకు డీజీ హోదా కలిగిన సీనియర్ పోలీసు అధికారిని కమిషనర్‌గా నియమించాలని అప్పటి వరకు రంగనాథ్‌ను బాధ్యతల నుంచి తప్పించాలని సింగిల్ బెంచ్ గతంలో ఆదేశించింది తాజాగా పిటిషన్‌పై విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్ ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం సింగిల్ బెంచ్ ఆదేశాల అమలును తాత్కాలికంగా నిలిపివేసింది ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి వాదనలు వినాల్సి ఉన్నందున తదుపరి విచారణను నవంబర్ [illegible]కు వాయిదా వేసింది

**హైడ్రాకు తాత్కాలిక ఊరట**

కోర్టు మధ్యంతర ఉత్తర్వులతో హైడ్రా కార్యకలాపాలపై నెలకొన్న అనిశ్చితి ప్రస్తుతానికి తొలగినట్లైంది. చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ వంటి అంశాల్లో హైడ్రా చేపడుతు న్న చర్యలకు తక్షణంగా అడ్డంకి లేకుండా పోయింది. నవంబర్ 3న జరిగే తదుపరి విచారణలో కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

**నవంబర్ 3న అసలు పరీక్ష**

డివిజన్ బెంచ్ ఇచ్చినది తాత్కాలిక ఊరట మాత్రమే కావడంతో తదుపరి విచారణపై ఉత్కంఠ నెలకొంది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై అప్పీల్‌లో ఇరుపక్షాల వాదనలు పూర్తిగా విన్న అనంతరం ధర్మాసనం తీసుకునే నిర్ణయం రంగనాథ్ పదవిపై కీలక ప్రభావం చూపనుంది.

# కల్యాణలక్ష్మి.. షాదీముబారక్‌కు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

**మొదటి పేజీ తరువాయి**

**పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు అండ**

ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ ఏ. సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు 2014 నుంచి అమల్లో ఉన్నాయని కోర్టుకు వివరించారు. పేద, వెనుకబడిన కుటుంబాల్లోని యువతుల వివాహాలకు ఆర్థిక సాయం అందించడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతోందని తెలిపారు. అంతేకాకుండా బాల్య వివాహాలను నిరోధించడంలోనూ ఈ పథకాలు కీలకంగా ఉపయోగపడుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.పిటిషనర్‌కు వ్యక్తిగతంగా ఈ పథకాల వల్ల ఎలాంటి హక్కు లేదా ప్రయోజనం కోల్పోలేదని ఏజీ వాదించారు. కేవలం ప్రభుత్వ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల రూపకల్పన, అమలు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో భాగమని స్పష్టం చేశారు.


**వేలాది కుటుంబాలకు ఊరట**

డివిజన్ బెంచ్ మధ్యంతర స్టేను ఎత్తివేయడంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుపై నెలకొన్న తాత్కాలిక ప్రతిష్టంభన తొలగినట్లైంది. దీంతో అర్హులైన లబ్ధిదారులకు వివాహ సాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లే అవకాశం ఏర్పడింది.పెళ్లి ముహూర్తం దగ్గరపడుతున్నా ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు తాజా పరిణామం ఊరటనిచ్చింది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం అందించే సాయం కీలకంగా మారింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తాజా ఆదేశాలతో ఇక సాయం ఎప్పుడు అందుతుందనే దానిపై లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి.

# బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగింది.!

**రాబోయే ఎన్నికల్లో మీరు ఏ పార్టీకి ఓటు వేస్తారు?**

| PARTY | VOTES | PERCENTAGE |
|---|---|---|
| INC | 39,630 | 37.1% |
| BRS | 43,530 | 40.7% |
| BJP | 15,030 | 14.1% |
| NONE | 8,620 | 8.1% |
| TOTAL | 1,06,820 | 100% |




**ప్రజా వాయిస్,హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి బీఆర్ఎస్ పుంజుకుంటోందా? కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనకు చేరువవుతున్న వేళ.. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయా? తాజాగా చాణక్య స్ట్రాటజీస్ పేరుతో వెలువడిన సర్వే ఈ అంశాలపై సంచలన అంచనాలను వెల్లడించినట్లు ప్రచారం జరుగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోలిస్తే బీఆర్ఎస్ గ్రాఫ్ దాదాపు ఐదు శాతం పెరిగినట్లు సర్వే పేర్కొన్నట్లు సమాచారం.పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై 53 శాతం మంది ప్రజలు సానుకూలంగా స్పందించారని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని సర్వేలో వెల్లడైనట్లు చెబుతున్నారు. ముఖ్యంగా యువతలో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరిగిందని.. సుమారు 50 శాతం మంది యువత బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు అంచనాలు వెలువడ్డాయి.

**రేవంత్ సొంత జిల్లాలో వెనుకబాటు.?**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సొంత జిల్లాలోనే ప్రజాదరణ ర్యాంకులో ఎనిమిదో స్థానం దక్కినట్లు సర్వే పేర్కొన్నట్లు సమాచారం. మరోవైపు కరీంనగర్, మెదక్ జిల్లాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రజాదరణలో ముందంజలో ఉన్నట్లు వెల్లడైనట్లు చెబుతున్నారు.

**మూడు ఉమ్మడి జిల్లాల్లో బీఆర్ఎస్ హవా**

వరంగల్ జిల్లాలో ఎనిమిది, ఖమ్మం జిల్లాలో ఆరు, నల్గొండ జిల్లాలో మరో ఆరు సీట్లలో బీఆర్ఎస్ ఆధిక్యంలో ఉన్నట్లు సర్వే అంచనా వేసిందని సమాచారం. మొత్తం మీద ఈ మూడు ఉమ్మడి జిల్లాల్లో బీఆర్ఎస్ బలమైన స్థితిలో ఉన్నట్లు పేర్కొన్నట్లు తెలుస్తోంది.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ గెలుపు.?**

రాబోయే ఖమ్మం–నల్గొండ–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించే అవకాశాలున్నాయని సర్వే అంచనా వేసినట్లు సమాచారం. ఇదే సమయంలో మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో బీఆర్ఎస్ వన్‌సైడ్ విక్టరీ సాధించే అవకాశాలున్నట్లు పేర్కొన్నట్లు చెబుతున్నారు.

**బీజేపీకి యువత దూరం.?**

ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల ప్రభావంతో తెలంగాణ యువతలో బీజేపీకి మద్దతు గణనీయంగా తగ్గిపోయిందని సర్వే వెల్లడించినట్లు సమాచారం. హైదరాబాద్ ట్రై–కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రస్తుత బీజేపీ కార్పొరేటర్లలో అత్యధికులు ఓడిపోయే అవకాశం ఉందని కూడా అంచనా వేసినట్లు ప్రచారం జరుగుతోంది.

**సోషల్ మీడియాలోనూ బీఆర్ఎస్ పైచేయి.?**

బీఆర్ఎస్ సోషల్ మీడియా విస్తృతంగా పనిచేస్తుండటంతో పార్టీకి వ్యతిరేకంగా ఉన్న కొందరు జర్నలిస్టులు సైతం ఇప్పుడు ఆ పార్టీకి అనుకూలంగా మారుతున్నారని సర్వేలో పేర్కొన్నట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ సోషల్ మీడియా బీఆర్ఎస్‌తో పోటీ పడలేకపోతోందని.. ఆ పార్టీ డిజిటల్ ప్రచారం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపడం లేదని అంచనా వేసినట్లు తెలుస్తోంది.అయితే.. ఈ సర్వేకు సంబంధించిన పూర్తి పద్ధతి, నమూనా పరిమాణం, సర్వే తేదీలు, సంస్థ అధికారికంగా విడుదల చేసిన నివేదిక వంటి వివరాలు స్పష్టంగా వెల్లడైతేనే ఈ అంచనాలపై పూర్తి నిర్ధారణకు రావచ్చని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

# మైనర్ల బైక్ రైడింగ్‌పై నిఘా ఏదీ..?

- లైసెన్స్ లేకుండానే విద్యార్థుల రాకపోకలు.
- హెల్మెట్ లేకుండా ర్యాష్ డ్రైవింగ్..
- ఒకే బైక్‌పై ముగ్గురు, నలుగురు
- ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని స్థానికుల డిమాండ్




**ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ మోడల్ స్కూల్ విద్యార్థుల బైక్ రైడింగ్ ఆందోళన కలిగిస్తోంది. డ్రైవింగ్ లైసెన్స్ పొందే కనీస వయసు 18 ఏళ్లు కూడా నిండని పలువురు మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై పాఠశాల, కళాశాలలకు రాకపోకలు సాగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.గతంలో బస్సు సౌకర్యం లేకపోయినా విద్యార్థులు నడుచుకుంటూ, సైకిళ్లపై లేదా ఇతరుల వాహనాల్లో లిఫ్ట్ తీసుకుని కళాశాలలకు వచ్చేవారు. ప్రస్తుతం పరిస్థితి మారడంతో అర్హత లేకున్నా బైక్‌లు నడుపుతూ కొందరు విద్యార్థులు రోడ్లపై హల్‌చల్ చేస్తున్నారు. హెల్మెట్ ధరించకుండా, ఒకే బైక్‌పై ముగ్గురు, నలుగురు కూర్చుని వేగంగా వెళ్తుండటంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని యాజమాన్యం..?**

మైనర్ విద్యార్థులు వాహనాలు నడుపుతున్న విషయం తెలిసినా కళాశాల, పాఠశాల యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భద్రతతో పాటు ఇతర వాహనదారుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి**

ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ మోడల్ స్కూల్ పరిసరాల్లో పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లైసెన్స్ లేకుండా మైనర్లు నడుపుతున్న వాహనాలను సీజ్ చేసి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# చెట్ల కొమ్మలే.. ప్రమాద ఘంటికలు.!

- రహదారిపైకి వాలిన కొమ్మలు..
- విద్యుత్ తీగలకు అతి సమీపంలో విస్తరణ..
- ఎప్పుడు ఏం జరుగుతుందోనని జనం బెంబేలు



**ప్రజా వాయిస్,చిలుకూరు:**సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రం నుంచి దూతియా తండాకు వెళ్లే రహదారి వెంట దట్టంగా పెరిగిన చెట్ల కొమ్మలు ప్రమాదానికి ఆహ్వానం పలుకుతున్నాయి. రహదారిపైకి వాలిన కొమ్మలు విద్యుత్ లైన్లకు అతి సమీపంలో విస్తరించడంతో వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాలు, ఈదురుగాలులు వీచే సమయంలో కొమ్మలు విరిగిపడితే ప్రాణ, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల వర్షాకాలంలో పలు ప్రాంతాల్లో చెట్లు, కొమ్మలు విరిగిపడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అయినప్పటికీ చిలుకూరు–దూతియా తండా రహదారి వెంట ప్రమాదకరంగా పెరిగిన చెట్ల కొమ్మలపై చర్యలు లేకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించకుండా ముందుగానే చెట్లను పరిశీలించి ప్రమాదకర కొమ్మలను తొలగించాలని, విద్యుత్ లైన్లకు సమీపంలోని చెట్లను సైతం అధికారులు వెంటనే సరిచేయాలని కోరుతున్నారు.

# మంచినీటి బావికి రక్షణ కరువు

- ఫెన్సింగ్ లేక ప్రమాదకరంగా మారిన వైనం
- జంతువులు, ప్రాణులకు పొంచి ఉన్న ముప్పు



**ప్రజావాయిస్–ఎల్లారెడ్డిపేట**/సిరిసిల్లరాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం అక్కపల్లి గ్రామంలోని మంచినీటి బావికి రక్షణ కరువైంది. బావి చుట్టూ ఎలాంటి ఫెన్సింగ్ లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. అటువైపు వెళ్లే జంతువులు, ఇతర ప్రాణులు ప్రమాదవశాత్తు బావిలో పడే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి బావి చుట్టూ రక్షణ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత గ్రామపంచాయతీదే అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు వాపోతున్నారు. బావి పరిసరాల్లో రక్షణ లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన నెలకొంది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి బావి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి ప్రాణహాని జరగకముందే చర్యలు చేపట్టాలని అక్కపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పాలనకు 33 నెలలు.. ప్రజలకు మిగిలింది నిరాశే!

- ఆరు గ్యారంటీలు.. 420 హామీలు.. 14 డిక్లరేషన్లు.. అమలు ఏవి?
- మహిళలు, రైతులు, యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది
- ములుగు అభివృద్ధిపై మంత్రి సీతక్క సమాధానం చెప్పాలి
- ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం ఉధృతం చేస్తాం
- కాకులమర్రి లక్ష్మణ్ బాబు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు



**ప్రజా వాయిస్ ములుగు జిల్లా:**/ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు, 14 డిక్లరేషన్ల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు హామీలను విస్మరించిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, హరీష్ రావు పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా ములుగులో బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

**మహిళలకు రూ.2,500 హామీ ఏమైంది?**

మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయకుండా మహిళలను మోసం చేసిందని నాయకులు ఆరోపించారు. ములుగు నియోజకవర్గంలో సుమారు 80 వేల మంది మహిళలకు ఈ పథకం కింద రావాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించలేదని అన్నారు. తులం బంగారం హామీని కూడా ప్రభుత్వం పక్కన పెట్టిందని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో పలు మార్గాల్లో బస్సుల సంఖ్య తగ్గించడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**రైతుల సమస్యలను గాలికొదిలారు:**

కేసీఆర్ పాలనలో రైతుబంధు సాయం సకాలంలో అందేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి సాయం ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, కౌలు రైతులకు రూ.12 వేల సాయం వంటి హామీల విషయంలో ప్రభుత్వం రైతులను నిరాశకు గురిచేసిందని ఆరోపించారు. అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి కొన్ని రకాల సన్న వడ్లకే పరిమితం చేయడం రైతులకు అన్యాయం చేయడమేనని అన్నారు.

**పోడు రైతులపై వేధింపులు ఆపాలి:**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజన రైతులకు భూమిపై హక్కులు కల్పించామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రస్తుతం తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల్లో పోడు భూముల విషయంలో అధికారుల వేధింపులు పెరిగాయని ఆరోపించారు. పోడు భూముల సమస్యపై స్థానిక మంత్రి సీతక్క తక్షణమే స్పందించి గిరిజన రైతులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

**విద్యుత్ నుంచి ఉద్యోగాల వరకు.. హామీలన్నీ గాలిలోనే!:**

24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా గత ప్రభుత్వ హయాంలో ఉండేదని, ప్రస్తుతం విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేరుతో ప్రజలకు అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయని అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా, యువతలకు స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

**ములుగు జిల్లా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు.?**

ములుగు ఏరియా ఆసుపత్రి, ఏటూరునాగారం ప్రాంతాల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నాయకులు విమర్శించారు. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, బస్ డిపో, కరకట్ట నిర్మాణం, దేవాదుల పంప్ హౌస్ ద్వారా చెరువులను నింపడం వంటి ములుగు జిల్లా ప్రజల చిరకాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానిక మంత్రి సీతక్క ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు.

**కాంగ్రెస్ విధానాలపై ప్రజల్లోకి వెళ్తాం:**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కక్షసాధింపు చర్యలు, భూవివాదాలు, హైడ్రా చర్యలు తదితర అంశాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, రాబోయే రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోరిక గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణ, భూక్యా జంపన్న, మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, మల్కా రమేష్, తాడూరి రఘు, దయ్య అశోక్, రమేష్ రెడ్డి, లింగాల రమణా రెడ్డి, నరసింహ నాయక్, చేన్న విజయ్, ఎండి ఖాజా పాషా, పాలెం శ్రీనివాస్, చిన్ని కృష్ణ, కోగిల మహేష్, బాడిశె నాగ రమేష్, చిట్టి మల్ల సమ్మయ్య, భూక్యా అమర్ సింగ్, ముడతనపెల్లి మోహన్, ముంజల బిక్షపతి, పోరిక విజయ్, బైక్ అని ఓదేలు, కోళ్ల వెంకన్న, కర్ర రవీందర్, వేణుగోపాల్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావుతో పాటు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి పసికందు మృతి

- ఆర్ఎంపీ నిర్లక్ష్యమే కారణమంటున్న కుటుంబ సభ్యులు
- సమగ్ర విచారణకు డిమాండ్



**జా వాయిస్, నారాయణఖేడ్:** కంగ్టి: ఆర్ఎంపీ వద్ద వైద్యం చేయించిన అనంతరం పరిస్థితి విషమించి 20 రోజుల పసికందు మృతి చెందిన విషాద ఘటన కంగ్టి మండలం రాసోల్ గ్రామంలో చోటుచేసుకుంది. పసికందు మృతితో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.రాసోల్ గ్రామానికి చెందిన జెట్టి స్వరూప, బాలాజీ దంపతులకు చెందిన 20 రోజుల పసికందుకు సోమవారం జ్వరం రావడంతో తడ్కల్ గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ రాములు వద్ద వైద్యం చేయించినట్లు తల్లి స్వరూప తెలిపారు. వైద్యం అనంతరం బాబు పరిస్థితి విషమించిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీంతో మంగళవారం ఉదయం మెరుగైన వైద్యం కోసం కంగ్టి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పసికందు మృతి చెందినట్లు తెలిపారు.ఆర్ఎంపీ నిర్లక్ష్యంగా వైద్యం చేయడం వల్లే తమ బాబు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అభం శుభం తెలియని పసికందును కోల్పోవడంతో తల్లి స్వరూప రోదించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది.ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పసికందు కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# అక్రమ కేసులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు

- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి మహేందర్ రెడ్డి

**ప్రజా వాయిస్ సిద్దిపేట** అక్రమ కేసులు నమోదు చేసి ప్రతిపక్షాలను, ప్రశ్నించే గొంతులను బంధించలేరని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి మహేందర్ రెడ్డి అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.జిల్లా కాంగ్రెస్ శ్రేణులు డీసీసీ కార్యాలయం నుంచి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సిద్దిపేట పొన్నాల చౌరస్తా వరకు ప్రదర్శనగా చేరుకున్నారు. ఈ సందర్భంగా చిలుకూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ రక్తం దేశం కోసం ప్రాణాలర్పించేదని, వెన్నుపోటు పొడిచే రకం కాదని స్పష్టం చేశారు. అక్రమ కేసులు బనాయించి ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ ధర్పల్లి చంద్రంతో పాటు పార్టీ వైస్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గొర్రెపై పులి దాడి.. రైతుకు నష్టం

- రూ.13 వేల విలువైన గొర్రె మృతి
- పులి సంచారంతో పశుపోషకుల్లో ఆందోళన



**ప్రజా వాయిస్,కాగజ్‌నగర్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం అనుకోడ గ్రామ శివారులో మంగళవారం మధ్యాహ్నం పులి దాడిలో గొర్రె మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు బైరి అంకుల్ గొర్రెలను మేపుతుండగా ఒక్కసారిగా పులి దాడి చేసి ఓ గొర్రెను చంపింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పులి దాడిలోనే గొర్రె మృతి చెందినట్లు నిర్ధారించారు.చనిపోయిన గొర్రె విలువ సుమారు రూ.12 వేల నుంచి రూ.13 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. పులి సంచారం నేపథ్యంలో గ్రామ పరిసరాల్లోని రైతులు, పశుపోషకులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పశువులపై పులి దాడులు జరగకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మృతి చెందిన గొర్రెకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించాలని బాధిత రైతు అటవీశాఖ అధికారులను డిమాండ్ చేశాడు.


# చదువుకోడానికి వచ్చి.. చిత్తవుతున్న భవిష్యత్తు!

- పాఠశాలలు, కళాశాలలకు డుమ్మా
- టీ స్టాళ్లలో సిగరెట్ల దమ్ము
- తల్లిదండ్రుల పర్యవేక్షణ కరువు
- పోలీసుల నిఘా ఏదీ?

**ప్రజావాయిస్/వికారాబాద్ జిల్లా బ్యూరో:** పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుల కోసం పట్టణానికి వస్తున్న కొందరు విద్యార్థులు చదువుకు దూరమై చెడు అలవాట్లకు బానిసలవుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. పాఠశాలలు, కళాశాలలకు డుమ్మా కొట్టి పట్టణంలోని టీ స్టాళ్లు, ఇతర ప్రాంతాల్లో గంటల తరబడి గడుపుతూ సిగరెట్లు, ఇతర వ్యసనాలకు అలవాటు పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.చిన్న వయసులోనే పొగతాగడం వంటి అలవాట్లకు బానిసకావడం విద్యార్థుల ఆరోగ్యంతో పాటు వారి చదువు, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. పాఠశాల, కళాశాల సమయాల్లో విద్యార్థులు బయట తిరుగుతున్నప్పటికీ సంబంధిత యాజమాన్యాలు, తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.


**భయం లేకపోవడమే కారణమా?**

తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపించడం, విద్యార్థులు ఎక్కడికి వెళ్తున్నారు? ఎవరితో తిరుగుతున్నారు? అనే విషయాలపై తగిన శ్రద్ధ లేకపోవడం సమస్యను మరింత పెంచుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు విద్యాసంస్థల సమీపంలోని టీ స్టాళ్లు, ఇతర ప్రదేశాలపై పోలీసుల నిఘా మరింత పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.అధికారులు దృష్టి సారించాలివిద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు హాజరవుతున్నారా లేదా అనే విషయంపై విద్యాసంస్థలు ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు, పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చిన్న వయసులోనే చెడు అలవాట్ల బారిన పడుతున్న విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, పోలీసులు, సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



# బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

- దాడులతో బీజేపీని భయపెట్టలేరు
- ప్రజల కోసం పోరాటం ఆగదు
- సిరికొండ బలరాం
- అధికారం శాశ్వతం కాదు
- ప్రారంభం మీరు చేశారు, ముగింపు మేము చూపిస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే దాడులు: బీజేపీ.



**ప్రజా వాయిస్; ములుగు జిల్లా:**/బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ ములుగు జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిరికొండ బలరాం మాట్లాడుతూ..... విద్యార్థులు, రైతులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటాలు, ధర్నాలు నిర్వహిస్తోందన్నారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కార్యాలయాలు, ఇళ్లపై దాడులు చేయడం అత్యంత అమానుషమని మండిపడ్డారు."దాడులతో బీజేపీని భయపెట్టలేరు. ప్రజల కోసం మా పోరాటం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదు"అని స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో విద్యార్థులపై, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడుల విషయంలో కాంగ్రెస్ నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందనే భయంతోనే కాంగ్రెస్ నాయకులు అక్కసుతో దాడులకు పాల్పడుతున్నారని బలరాం ఆరోపించారు. బీజేపీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి ఓర్వలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు."అధికారం శాశ్వతం కాదు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న బీజేపీని దాడులతో ఆపలేరు. ప్రారంభం మీరు చేశారు.. ముగింపు ఏం చేస్తామో మేము చూపిస్తాం" అంటూ హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు, విద్యార్థులు, రైతుల సమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీరా కృష్ణవేణి నాయక్, భూక్యా జవహర్ లాల్, గుగులోత్ స్వరూప, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, అల్లె శోభన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కొర్ర సుమలత, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు జనార్ధన్, జిల్లా నాయకులు గాదం కుమార్, ఎల్కతుర్తి శ్రీహరి, ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్, పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి లకావత్ రాజ్ కుమార్, నాయకులు రెడ్డి శ్రీనివాస్, యాద సంపత్, మచ్చ రవి, బండి బాబు, మహిళా మోర్చా నాయకురాలు అనూష రజిత, యువమోర్చా నాయకులు అనిల్, మమన్, సాయి, జశ్వంత్, బండి రవీందర్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.



# 420 హామీలు.. అమలు సున్నా

- ఆరు గ్యారంటీలపై ప్రజలకు సమాధానం చెప్పాలి
- కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసనలకు పిలుపు

**ప్రజా వాయిస్,హన్మకొండ/**హసన్‌పర్తికాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వినూత్న నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఎర్రగట్టుగుట్టలోని బాలాజీ గార్డెన్‌లో హసన్‌పర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బండి రజినీ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, జిల్లా రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబు మాట్లాడారు. మండల, డివిజన్ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై నిలదీస్తామని పేర్కొన్నారు.రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఏడు రోజుల పాటు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, రైతులు, యువజన నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, అటికం రవీందర్, పావుశెట్టి శ్రీధర్, హసన్‌పర్తి డివిజన్ మాజీ అధ్యక్షుడు జక్కు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు 1000 రోజులు.. అభివృద్ధికి కొత్త బాట

- మిర్యాలగూడలో ఘనంగా విజయోత్సవ వేడుకలు
- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ,ప్రజావాయిస్.** ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్‌లో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి BLR ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే BLR కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని BLR పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టి కృషి చేస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మిర్యాలగూడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలన రాష్ట్ర అభివృద్ధికి నాంది పలికిందన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# అలుగు పోస్తున్నా.. నీరెందుకు వదలరు.?

- పెద్దచెరువు నీటిని విడుదల చేయాలి
- రైతులతో కలిసి భారీ ఉద్యమం తప్పదు
- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

**బయ్యారం, ప్రజావాయిస్:** బయ్యారం పెద్దచెరువు అలుగు పోస్తున్నా సాగునీటిని విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆరోపించారు. పెద్దచెరువు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ, ఆయకట్టు రైతుల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. స్థానిక రైతులతో కలిసి హరిప్రియ నాయక్ ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం వల్ల పంటలకు నీటి కొరత ఏర్పడుతుందని అధికారులు చెబుతున్నప్పుడు రైతులకు విత్తనాలు ఎందుకు విక్రయించారని ప్రశ్నించారు. ఏడు రకాల వడ్లకు బోనస్ ఇస్తామని రైతు మేళాలు నిర్వహించి పంటలు సాగు చేయించింది ఇదే ప్రభుత్వం కాదా అని నిలదీశారు. ఇప్పటికే ఎకరాకు రూ.20 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు సాగునీరు అందక తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సాగునీటిని విడుదల చేయకుండా సాకులు చెబుతోందని ఆరోపించారు. పెద్దచెరువు అలుగు పోస్తున్నప్పటికీ నీటిని విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రైతులతో కలిసి చెరువు నీటిని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.సాగునీటి కోసం రైతులతో కలిసి భారీ ఉద్యమం చేపడతామని హరిప్రియ నాయక్ స్పష్టం చేశారు. రైతుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి పెద్దచెరువు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు కోసం.. 30 కిలోమీటర్ల ప్రయాణం.!

- పలిమెలలో బ్రాంచ్ లేక ఖాతాదారుల అవస్థలు
- మహాదేవపూర్ చుట్టూ 3, 4 సార్లు తిరగాల్సిందే


**ప్రజా వాయిస్, పలిమెల:** మండల కేంద్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకు బ్రాంచ్ లేకపోవడంతో పలిమెల మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకు మిత్ర (బీసీ) పాయింట్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. సాంకేతిక సమస్యలు తలెత్తితే వాటి పరిష్కారం కోసం సుమారు 30 కిలోమీటర్ల దూరంలోని మహాదేవపూర్‌కు వెళ్లాల్సి వస్తోందని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా యూనియన్ బ్యాంకు ఖాతాదారుల సంఖ్య అధికంగా ఉండటంతో సమస్య మరింత తీవ్రంగా మారింది. ఆధార్ ఆధారిత ఏఈపీఎస్ సేవలు డీయాక్టివేట్ కావడం, మొబైల్ నంబర్ లింకింగ్, ఖాతాల యాక్టివేషన్ తదితర పనుల కోసం మహాదేవపూర్ బ్యాంకుకు వెళ్లాల్సి వస్తోందని వృద్ధులు, మహిళలు, రైతులు వాపోతున్నారు. ఒక్క పని కోసం మూడు, నాలుగు సార్లు తిరగాల్సి వస్తుండటంతో సమయం, డబ్బు వృథా అవుతున్నాయని చెబుతున్నారు.

**రుణ బకాయిల పేరుతో డెబిట్లు..**

స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) రుణ బకాయిల పేరుతో వ్యక్తిగత ఖాతాల నుంచి నగదు డెబిట్ కావడం, ఖాతాల్లో మైనస్ బ్యాలెన్స్ చూపించడం వంటి అంశాలపై కూడా ఖాతాదారుల్లో ఆందోళన నెలకొంది. దీనిపై బ్యాంకు అధికారులు సరైన అవగాహన కల్పించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పలిమెల మండల కేంద్రంలో బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఖాతాదారుల సమస్యలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి, బ్యాంకింగ్ సేవలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.








# అక్రమ నిర్మాణదారులకు చుక్కలు చూపిస్తున్న అధికారులు.!

- నార్సింగిలో వరుస కూల్చివేతలు
- అనుమతులు లేకుండా నిర్మిస్తే చర్యలు తప్పవనిఎసిపి ప్రసిద హెచ్చరిక

**ప్రజా వాయిస్/రాజేంద్రనగర్:**అక్రమ నిర్మాణాలపై నార్సింగి సర్కిల్–45 అధికారులు దూకుడు పెంచారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ చేపట్టిన నిర్మాణాలపై వరుసగా కూల్చివేతలు చేపడుతూ అక్రమ నిర్మాణదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేస్తున్నారు.తాజాగా పుప్పలగూడ నేమలినగర్‌లో నాలుగు, నెక్నాంపూర్ అల్కాపూర్ కాలనీలో ఒక అక్రమ భవనాన్ని అధికారులు కూల్చివేశారు.టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కూల్చివేత చర్యలు చేపట్టారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై నిఘా కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక విభాగం అధికారి ప్రసీద మాట్లాడుతూ.. నిర్మాణదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టి అనంతరం ఇబ్బందులు ఎదుర్కోవద్దని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలను గుర్తిస్తే కూల్చివేత చర్యలు కొనసాగుతాయని తెలిపారు.అధికారుల వరుస చర్యలతో నార్సింగి పరిధిలో అక్రమ నిర్మాణదారుల్లో ఆందోళన నెలకొంది.తాజా కూల్చివేతలు నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టే వారికి గట్టి హెచ్చరికగా మారాయి.



# వ్యవసాయ అభివృద్ధికి ఏఐ కీలకం.!

- పరిశోధనలకు ఆవిష్కరణల జోడింపు
- నార్మ్‌ను జాతీయ స్థాయి నాయకత్వ కేంద్రంగా తీర్చిదిద్దాలి
- పద్మభూషణ్, ఐకార్ మాజీ డైరెక్టర్ జనరల్ డా. ఆర్.ఎస్. పరోడా

**ప్రజా వాయిస్,రాజేంద్రనగర్:** వ్యవసాయ రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా కృత్రిమ మేధ (ఏఐ), డిజిటల్ సాంకేతికతను వినియోగించడంతో పాటు సమర్థవంతమైన నాయకత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని పద్మభూషణ్, ఐకార్ మాజీ డైరెక్టర్ జనరల్ డా. ఆర్.ఎస్. పరోడా అన్నారు. రాజేంద్రనగర్‌లోని నార్మ్ 51వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ పరిశోధనలను ఆవిష్కరణల దిశగా తీసుకెళ్లాలని సూచించారు.పరిశోధకుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, నార్మ్‌ను కేవలం శిక్షణ సంస్థగా కాకుండా జాతీయ స్థాయి వ్యవసాయ నాయకత్వ కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఏఐ, డిజిటల్ వ్యవసాయం, స్టార్టప్‌లు, నూతన ఆవిష్కరణలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఐకార్ డైరెక్టర్ జనరల్ డా. మాంగి లాల్ జాట్ మాట్లాడుతూ.. సాంకేతిక, డిజిటల్, నిర్వహణ నైపుణ్యాలతో కూడిన మానవ వనరులను



అభివృద్ధి చేయాలని అన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు.నార్మ్ డైరెక్టర్ డా. ఆర్.ఎం. సుందరం సంస్థ భవిష్యత్ కార్యాచరణను వివరించారు. రైతులకు సమాచారం సులభంగా చేరేలా 'ఫార్మర్స్ వాల్ట్' పోర్టల్, 'నార్మ్ లైబ్రరీ' యాప్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకార్ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, నార్మ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అండ.. ప్రజాప్రతినిధుల భర్తల దందా

- రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జా!
- మంథని, రామగిరి మండలాల్లో యథేచ్ఛగా ఆక్రమణలు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- సర్కార్ భూమికి ఏకంగా ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ కనెక్షన్లు
- కిందిస్థాయి సిబ్బందితో కుమ్మక్కు?
- కబ్జాలు తొలగించి, అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



**ప్రజా వాయిస్ పెద్దపల్లి** మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల రక్షణ గాలికి ఒదిలేశారు. అధికార పార్టీ అండదండలు, ప్రజాప్రతినిధుల భర్తల హవా చూపిస్తూ కొందరు అక్రమార్కులు రూ.కోట్ల విలువైన సర్కార్ భూములను యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడమే కాకుండా, కబ్జా చేసిన భూములకు ఏకంగా అక్రమ విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రూల్స్ పక్కనబెట్టి అక్రమ లైన్లు?**

మంథని మండలం సిరిపురం (చిల్లపల్లి) సబ్‌స్టేషన్ పరిధిలోని సర్వే నంబర్లు 124/A/2 (43 గుంటలు), 161/2 (17 గుంటలు), 124/A/1 (25 గుంటలు) కోసం విద్యుత్ లైన్ల పేరుతో డిడిలు తీసి, తీరా రామగిరి మండలం ఉప్పర్ల కేసారం గ్రామంలోని సర్వే నంబర్ 35 పరిధిలోని 10 ఎకరాల ప్రభుత్వ భూమిలోకి విద్యుత్ లైన్లను నిబంధనలకు విరుద్ధంగా మళ్లించారు. అలాగే, దుబ్బపల్లె సర్వే నంబర్ 173లోని సర్కార్ భూమి వరకు స్తంభాలు వేసి, అక్కడి నుంచి అక్రమంగా కనెక్షన్లు ఇచ్చారు.

**ముఖ్య సూత్రధారులు వీరిపైనే ఆరోపణలు**

ఈ కబ్జాల వెనుక దుబ్బపల్లె సర్పంచ్ భర్త రేవెల్లి నరేష్ రావు, చందనాపూర్ సర్పంచ్ భర్త కొండ శ్రీనివాస్‌లు కీలక పాత్ర పోషించారని గత ఆగస్టు (2025)లోనే పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందాయి. కిందిస్థాయి రెవెన్యూ, విద్యుత్ అధికారులతో కుమ్మక్కై ఈ అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

**ఉమ్మడి సర్వే చేసి కఠిన చర్యలు తీసుకోవాలి**

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రెవెన్యూ, ట్రాన్స్‌కో అధికారులతో ఉమ్మడి సమగ్ర సర్వే నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆక్రమణకు గురైన 10 ఎకరాల ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా కనెక్షన్లు ఇచ్చిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# మెడికల్ బోర్డులు నిర్వహించి కార్మికులను 'అన్‌ఫిట్' చేయాలి

- నల్ల బ్యాడ్జీలతో టీబీజీకేఎస్ నిరసన
- ఏరియా సెక్యూరిటీ విభాగానికి వినతిపత్రం అందజేత

**ప్రజా వాయిస్ రామగిరి** సింగరేణిలో ప్రతి నెలా క్రమం తప్పకుండా మెడికల్ బోర్డులు నిర్వహించి, అనారోగ్యంతో దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ 'అన్‌ఫిట్' (మెడికల్ ఇన్వాలిడేషన్) చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) డిమాండ్ చేసింది. టీబీజీకేఎస్ కేంద్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్జీ-3 ఏరియాలోని ఎస్ అండ్ పిసి (సెక్యూరిటీ) విభాగం కార్మికులు, నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈసంపల్లి రమేష్ మాట్లాడుతూ.. గతంలో రద్దయిన డిపెండెంట్ ఉద్యోగాల స్థానంలో కేసీఆర్ ప్రభుత్వం కారుణ్య నియామకాలు ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ఆ హయాంలో దాదాపు 13 వేల మందికి పైగా కార్మికులను మెడికల్ ఇన్వాలిడేట్ చేసి, వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించి కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 70 శాతమే అన్‌ఫిట్ అవుతున్నారంటూ విమర్శలు చేసిన కాంగ్రెస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు.. తాము అధికారంలోకి వస్తే 100 శాతం అన్‌ఫిట్ చేయిస్తామని, నెలకు మూడు బోర్డులు నిర్వహిస్తామని హామీలిచ్చాయని ఎద్దేవా చేశారు. కానీ ప్రస్తుతం ఆచరణలో 10 శాతానికి మించి అన్‌ఫిట్ చేయడం లేదని మండిపడ్డారు. బోర్డుల కోసం ఎదురుచూస్తూ కార్మికుల సర్వీస్ పూర్తవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిరంతరాయంగా మెడికల్ బోర్డులు నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచ్ సెక్రటరీ పొన్నం సదానందం, షిఫ్ట్ ఇంచార్జ్ పలిగిరి హరికిరణ్, సీనియర్ నాయకులు రమణ రెడ్డి, గుడిసెల రాజశేఖర్, మామిడాల లక్ష్మి రాజం, అజ్మీరా రాజేశం, రామగిరి శ్రీనివాస్, సంజీవ రావు, ముజఫర్ ఖాన్, గొట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సామాజిక గౌరవానికి ప్రతీక నూతన రేషన్ కార్డు

- పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- మంత్రి సీతక్క
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనం
- ములుగు, మల్లంపల్లి మండలాల్లో 2,430 నూతన రేషన్ కార్డుల పంపిణీ



**ప్రజా వాయిస్ ములుగు జిల్లా, సెప్టెంబర్ 1:** పేదల సామాజిక గౌరవానికి నూతన రేషన్ కార్డు ప్రతీకగా నిలుస్తుందని, సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగు ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఢే హేమంత్ సహదేవరావుతో కలిసి ములుగు, మల్లంపల్లి మండలాల లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ములుగు మండలంలో 1,809, మల్లంపల్లి మండలంలో 621 చొప్పున మొత్తం 2,430 కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... రేషన్ కార్డులు లేని కారణంగా అర్హులైన పేదలు సన్నబియ్యం పథకానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో నూతన కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో 12,802 నూతన రేషన్ కార్డుల ద్వారా 36,405 మంది కుటుంబ సభ్యులకు సన్నబియ్యం ప్రయోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోలు చేయడం పేద కుటుంబాలకు భారంగా మారుతున్న నేపథ్యంలో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. సులభంగా వెంట తీసుకెళ్లేలా స్మార్ట్ కార్డులను రూపొందించామని, రేషన్ సరుకులతో పాటు వివిధ ధ్రువపత్రాలు, ఆరోగ్యశ్రీ వంటి అవసరాలకు కూడా రేషన్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.

### పింఛన్ల దరఖాస్తు గడువు మరో 15 రోజులు పొడిగింపు:

మారుమూల ప్రాంతాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పింఛన్ల దరఖాస్తుల గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన వారు తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు లేదా మీ సేవా కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### రెండో విడతలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు:

ములుగు నియోజకవర్గంలో ఇప్పటివరకు 5 వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు అందించామని సీతక్క తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలు అధికంగా ఉన్నట్లు సర్వేలో గుర్తించామని, రెండో విడతలో అర్హులకు ఇండ్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు సిమెంట్ ధరల నియంత్రణపై కంపెనీలతో ప్రభుత్వం చర్చలు జరుపుతోందని తెలిపారు. సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ప్రత్యక్ష ప్రయోజనం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, జిల్లా పౌరసరఫరాల అధికారి ఫైజల్ హుస్సేని, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ కృష్ణవేణి, తహసీల్దార్లు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు పాల్గొన్నారు.



# 100 మంది వాహనదారులకు ఉచిత హెల్మెట్ పంపిణీ



**ప్రజా వాయిస్ /నల్గొండ క్రైమ్:** ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది కేవలం ఫ్యాషన్ కోసం కాదని, ప్రాణ రక్షణ కవచమని హాలియా ఎస్ఐ సాయిప్రశాంత్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో కార్పెంటర్ యూనియన్ సంఘం అధ్యక్షులు కాతోజు ఎల్లయ్య చారి ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య చారి తన సోదరుడు కాతోజు పరిపూర్ణాచారి జ్ఞాపకార్థం ద్విచక్ర వాహనదారులకు 100 మందికి ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సాయిప్రశాంత్ మాట్లాడుతూ.. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మంది తలకు తీవ్ర గాయాలు కావడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. సమాజ హితం కోరి పరిపూర్ణాచారి జ్ఞాపకార్థం ఇటువంటి ఉపయోగకరమైన సేవా కార్యక్రమం చేపట్టిన ఎల్లయ్య చారిని, నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, మాజీ మండల అధ్యక్షులు & ప్రస్తుత కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి, కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్ సలహాదారులు మజహార్ మొయినుద్దీన్, నకరికంటి సైదులు, దేవస్థాన అధ్యక్షులు చెన్నోజు మోహనా చారి, ప్రతినిధులు కొమ్మనబోయిన చంద్రశేఖర్, మెలోజు శ్రీనివాసచారి, సొనగంటి సాగర్ చారి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కార్యక్రమానికి హాజరైన నాయకులు, ప్రతినిధులు పేర్కొన్నారు.

# పార్టీలో ఉంటూ వ్యతిరేకంగా పనిచేస్తే ఉపేక్షించేది లేదు

- నేనే సీనియర్ .. నేనే గొప్ప అనే అహంభావం వీడాలి..
- క్రమశిక్షణతో పనిచేసే వారికే ప్రాధాన్యం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజా వాయిస్/స్టేషన్ ఘనపూర్:** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. 'నేనే గొప్ప.. నేనే సీనియర్' అనే అహంభావాలను పక్కనపెట్టి పార్టీ కోసం, ప్రజల కోసం క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, కొత్త నీరు ఎంత వచ్చినా సముద్రం తన నిలకడను కోల్పోదని వ్యాఖ్యానించారు. కొత్తగా పార్టీలోకి వచ్చినవారిని, పాతవారిని కలుపుకొని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.జఫర్‌గడ్ మండలం తిమ్మంపేటలోని రేణుక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల, గ్రామ, అనుబంధ కమిటీల పరిచయ కార్యక్రమం, మండల విస్తృతస్థాయి సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిందని, అయితే నిరసనలు చేపట్టే ముందు ఆ పార్టీలో జరుగుతున్న పరిణామాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పాలనలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని, అధికారం కోల్పోయిన అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను కాంగ్రెస్ శ్రేణులు గట్టిగా తిప్పికొట్టాలని సూచించారు.

### రాహుల్ ను ప్రధాని చేయాలి

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్ బలోపేతం కావాలని కడియం శ్రీహరి అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలంటే గ్రామస్థాయి నుంచే పార్టీని పటిష్ఠం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందుకోసం కొత్త, పాత అనే తేడాలు లేకుండా అందరూ ఒకే కుటుంబంలా పనిచేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, రుణమాఫీ, రైతుభరోసా, సన్నాలకు బోనస్ వంటి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

### 2029లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

2029 ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే తన లక్ష్యమని కడియం శ్రీహరి ప్రకటించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతిరోజూ కృషి చేస్తున్నానని, ప్రతి కార్యకర్త అదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేస్తే రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావడంతో పాటు కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని అన్నారు.జఫర్‌గడ్ మండలంలోని ప్రతి గ్రామంలో రూ.కోటీ నుంచి రూ.5 కోట్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గంలో ఎవరు ఏం చేస్తున్నారు, ఏ గ్రామంలో ఏం జరుగుతుందో తనకు తెలుసని, కొన్ని విషయాలను చూసీ చూడనట్లు, విన్నీ విననట్లు ఉంటానని అన్నారు. తనకు ఏమీ తెలియదని మాత్రం అనుకోవద్దని పార్టీ శ్రేణులను హెచ్చరించారు.సెప్టెంబర్ 15లోగా ప్రతి బూత్‌కు పది మంది చొప్పున ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామానికి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శులు అన్నబోయిన బిక్షపతి, ఇల్లందుల బేబీ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బీఎల్ఏలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 22-ఏలో పట్టా భూములు

- రైతుల లావాదేవీలకు బ్రేక్ !
- ఆసిఫాబాద్ జిల్లాలో సమస్యపై రైతుల ఆందోళన
- రీ-సర్వే, ప్రత్యేక రెవెన్యూ సదస్సు కోసం డిమాండ్




**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భూమి తమదేనంటూ పట్టాలు, పాస్‌బుక్కులు చేతిలో ఉన్నా.. 22-ఏ నిషేధిత జాబితా రైతులకు చిక్కులు తెచ్చిపెడుతోంది. భూముల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు, బ్యాంకు రుణాలు తదితర లావాదేవీలు నిలిచిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో ఈ సమస్య ఉన్నట్లు రైతులు చెబుతున్నారు.

### 22-ఏ ఎందుకు?

ప్రభుత్వ, నిషేధిత లేదా కొన్ని ప్రత్యేక కేటగిరీల భూముల బదలాయింపులను అడ్డుకునేందుకు రిజిస్ట్రేషన్ చట్టంలోని నిబంధనల ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాను రూపొందిస్తారు. భూ భారతి పోర్టల్‌లోనూ నిషేధిత ఆస్తులు పరిశీలించే సదుపాయం ఉంది. అయితే రికార్డుల్లో పొరపాట్లు, సర్వే వివరాల్లో వ్యత్యాసాలు లేదా ఒకే సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు వెళ్లిన సందర్భాల్లో మొత్తం సర్వే నంబర్ ప్రభావితమయ్యే సమస్యలు తలెత్తుతున్నట్లు అధికారిక భూ భారతి సమాచారం సూచిస్తోంది.

### పట్టా ఉన్నా.. లావాదేవీలు నిలిచే పరిస్థితి

కొమరం భీం ఆసిఫాబాద్ నియోజకవర్గం సిర్పూర్ నియోజకవర్గంలోని సిర్పూర్(టి), కాగజ్‌నగర్, దహెగాం, చింతలమానేపల్లి, బెజ్జూర్, కౌటాల, పెంచికల్‌పేట మండలాల్లో 22-ఏ సమస్య ఉందని రైతులు చెబుతున్నారు. తమ వద్ద పట్టాలు ఉన్నప్పటికీ భూములను విక్రయించలేకపోవడం, రిజిస్ట్రేషన్లు జరగకపోవడం, రుణాల కోసం ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.రైతుల వివరాల ప్రకారం సుమారు 42,867 పట్టాలు నిషేధిత జాబితాలో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే ఈ సంఖ్యకు అధికారిక మండలాల వారీ ప్రభుత్వ ధ్రువీకరణ అవసరం. సుమారు 200 మంది రైతులు తమ భూములు 22-ఏ జాబితాలో ఉండటంతో ప్రత్యక్షంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంటున్నారు.

### అధికారుల దృష్టికి సమస్య

పాత పట్టాలు, పాస్‌బుక్కులు, ఈసీలు, లింక్ డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ రికార్డుల్లో భిన్న వివరాలు ఉండటంతో సమస్య ఎదురవుతోందని రైతులు చెబుతున్నారు. దరఖాస్తులు చేసుకున్నా పరిష్కారం ఆలస్యం అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి సమస్యలకు పరిష్కారంగా భూ భారతి పోర్టల్‌లో నిషేధిత ఆస్తులు నెక్స్ట్ లో చేర్పుపై ఫిర్యాదు నమోదు చేసే అవకాశం ప్రభుత్వం కల్పించింది. దరఖాస్తు ప్రక్రియలో పౌరుడు వివరాలు నమోదు చేసి, మీ సేవ ద్వారా ఈ-కేవైసీ పూర్తిచేసిన అనంతరం దరఖాస్తు సంబంధిత శాఖకు వెళ్తుంది.

### రీ-సర్వే చేయాలి

తమ భూములు నిజంగా నిషేధిత కేటగిరీలోకి వస్తున్నాయా? లేక రికార్డుల తప్పిదంతో 22-ఏలో చేరాయా? అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. ప్రతి మండలంలో ప్రత్యేక రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుంచి వినతులు స్వీకరించాలని, పాత రికార్డులు—ప్రస్తుత రికార్డులను సరిపోల్చి ప్రత్యేక రీ-సర్వే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.అర్హత కలిగిన పట్టా భూములను నిబంధనల ప్రకారం నిషేధిత జాబితా నుంచి తొలగించి, రైతులకు భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్లు, రుణాల విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

### అధికారిక వ్యవస్థ అందుబాటులోనే..

భూ భారతి అధికారిక వెబ్‌సైట్‌లో నిషేధిత ఆస్తుల జాబితాను పరిశీలించడంతోపాటు, జాబితాలో తప్పుగా చేర్చిన భూములపై ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక మాడ్యూల్ ఉంది. భూమి వివరాలను సర్వే నంబర్, పట్టాదారు పాస్‌బుక్ తదితర వివరాలతో పరిశీలించుకునే సదుపాయం కూడా ఉంది.ప్రభుత్వ భూములను కాపాడటం ఎంత ముఖ్యమో.. నిజమైన పట్టాదారులు అనవసరంగా ఇబ్బంది పడకుండా చూడటం కూడా అంతే ముఖ్యం. 22-ఏ జాబితాపై సమగ్ర పరిశీలన, పారదర్శక విచారణ, వేగవంతమైన పరిష్కారమే రైతుల సమస్యకు శాశ్వత మార్గమని వారు కోరుతున్నారు.

# కాంగ్రెస్ అరాచక పాలనపై భగ్గుమన్న బీజేపీ

- అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ శ్రేణుల నిరసన కాంగ్రెస్ దౌర్జన్యాలపై మండిపాటు

**ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం**హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నల్లగొండ జిల్లా బీజేపీ కార్యాలయంతో పాటు, జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడులను నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు భగ్గుమన్నారు.బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలతో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ..గాంధేయవాదం మాట్లాడే కాంగ్రెస్ పార్టీ వీధి రౌడీల మాదిరిగా ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై, వారి కుటుంబ సభ్యులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. వర్షిత్ రెడ్డి మాతృమూర్తిపై దాడి చేయడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ కార్యకర్తలతో రౌడీయిజం చేయించడం మానుకొని, మునుగోడు నియోజకవర్గంతో పాటు నల్లగొండ జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే చట్టబద్ధంగా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు భాస్కర నరసింహ గౌడ్, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, చిలువేరు వెంకటేశం, బూస శీను, గడ్డం స్వామి, ఆత్కూరి రాములు,సుర్వి వెంకటేష్, కట్కూరి లక్ష్మీవెంకటేష్, జక్కర్తి నరసింహ, నరి నరసింహ, కోడూరు బీరయ్య, నెలికంటి శ్రీశైలం, కట్కూరి శ్రీకాంత్, మెరుగు స్వామి, సుర్వి సురేష్, గూడెల్లి బాలరాజ్, గజం భద్రయ్య, సిరగోని వెంకటేశం, బుర్కల లింగస్వామి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ, హౌసింగ్‌పై మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష

- పెండింగ్ దరఖాస్తులపై ఆగ్రహం
- సత్వర పరిష్కారానికి ఆదేశం
- రీ సర్వే, భూభారతి పురోగతిపై కూలంకషంగా సమీక్ష
- ములుగు తహసీల్దార్ పై తీవ్ర ఆగ్రహం
- నెల్లికుదురు, మొగుళ్లపల్లి తహసీల్దార్లపై మండిపాటు
- భూపాలపల్లి అదనపు కలెక్టర్ కు తీవ్ర హెచ్చరిక
- మొగుళ్లపల్లి తహసీల్దార్ బదిలీకి ఆదేశం
- ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ వివరణపై మంత్రి సంతృప్తి




ప్రజా వాయిస్/మహబూబాబాద్ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై సుదీర్ఘంగా నిన్న (సోమవారం) మహబూబాబాద్ కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులు, భూ రీ సర్వే, భూభారతి, హౌసింగ్ తదితర అంశాలపై జిల్లాల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారుల పనితీరుపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా.. మరికొందరి వివరణలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

### నెల్లికుదురు, మొగుళ్లపల్లి తహసీల్దార్లపై మండిపాటు

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు తహసీల్దార్ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇవ్వడంపై మంత్రి తీవ్రంగా స్పందించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి తహసీల్దార్ సునీతపై కూడా రీ సర్వే అంశంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెను వెంటనే మొగుళ్లపల్లి మండలం నుంచి బదిలీ చేయాలని ఆదేశించారు. భూపాలపల్లి అదనపు కలెక్టర్ పనితీరుపైనా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి హెచ్చరించారు.

### ములుగు తహసీల్దార్ పై తీవ్ర ఆగ్రహం

ములుగు తహసీల్దార్‌పై ఇప్పటికే 20 మంది ఫిర్యాదులు అందాయని, అయినా పనితీరులో మార్పు కనిపించడం లేదంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. "మీపై ఇప్పటికే 20 మంది ఫిర్యాదులు చేశారు" అంటూ తహసీల్దార్‌ను ప్రశ్నించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

### ఐనవోలు తహసీల్దార్ వివరణపై సంతోషం

హనుమకొండ జిల్లా ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ రీ సర్వే, భూభారతి అంశాలపై మంత్రి అడిగిన ప్రశ్నలకు స్పష్టమైన వివరాలు ఇవ్వడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

### గీసుకొండ తహసీల్దార్ పనితీరుపై సంతృప్తి

గీసుకొండ తహసీల్దార్ రియాజుద్దీన్‌ను వివిధ అంశాలపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన పనితీరుపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

### పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ల నుంచి కలెక్టర్ల వరకు అధికారులు పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.


### రీ సర్వే, భూభారతిపై సమీక్ష

జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న భూ రీ సర్వే పురోగతిపై మంత్రి అధికారులతో కూలంకషంగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, భూభారతి అమలు తీరుపై వివరాలు తెలుసుకున్నారు.

### హౌసింగ్ అంశాలపైనా సమీక్ష

హౌసింగ్ శాఖకు సంబంధించిన అంశాలపైనా మంత్రి సమీక్షించారు. గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతి, లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.






ఏజెన్సీలో 'లెటర్‌ప్యాడ్' దందాలు: సామాన్యుడిపై ప్రతాపం - బడాబాబులకు సలాం!

# పార్టీ ముసుగులో 'లెటర్‌ప్యాడ్' దందా..!

- ఏజెన్సీలో 1/70 చట్టం పేరుతో బ్లాక్ మెయిలింగ్ ఆరోపణలు
- సొంత భూముల్లో నిర్మాణాలకూ మోకాలడ్డుతున్న వైనం
- బడా ఆక్రమణలపై మౌనం ఎందుకో?

**ప్రజా వాయిస్, మందమర్రి** మంచిర్యాల జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఉద్దేశించిన ఎల్‌టీఆర్ 1/70 చట్టం కొందరి చేతుల్లో బ్లాక్‌మెయిలింగ్ అస్త్రంగా మారుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ పార్టీల ప్రాథమిక సభ్యత్వాలు, లెటర్‌ప్యాడ్‌లను అడ్డం పెట్టుకుని కొందరు వ్యక్తులు అధికారులను, అమాయక ఆదివాసీలను భయాందోళనలకు గురిచేస్తున్నారంటూ స్థానిక ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

### సొంత భూముల్లో పనులకూ అడ్డంకులు

గిరిజనులు తమ సొంత పట్టా, ఆవాస భూముల్లో చిన్నపాటి షెడ్లు, నివాస గృహాలు లేదా ఉపాధి అవసరాల కోసం నిర్మాణ పనులు చేపడితే కొందరు కావాలనే ఫిర్యాదులు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. నిబంధనల ఉల్లంఘన జరిగిందంటూ ప్రభుత్వ కార్యాలయాలకు ఫిర్యాదులు పంపడం.. అనంతరం ఆ ఫిర్యాదులను చూపిస్తూ క్షేత్రస్థాయి అధికారులపై ఒత్తిడి తీసుకురావడం.. బాధితులతో తెరవెనుక రాజీకి రావాలంటూ పరోక్షంగా ఒత్తిళ్లు చేయడం పరిపాటిగా మారిందని ఆరోపిస్తున్నారు.

### ఎంపిక చేసుకుని వేధింపులెందుకు.?

ఏజెన్సీ చట్టాలను కేవలం సామాన్య, పేద ఆదివాసీలను ఇబ్బంది పెట్టేందుకే వినియోగిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చట్ట పరిరక్షణే లక్ష్యమైతే ఏజెన్సీ పరిధిలో పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న బడా వ్యాపార నిర్మాణాలు, అక్రమ ఆక్రమణలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆదివాసీ ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. చిన్నచిన్న నిర్మాణాలపై ఫిర్యాదులు చేసే వారికి పెద్ద నిర్మాణాలు, ఆక్రమణలు ఎందుకు కనిపించడం లేదని నిలదీస్తున్నారు.

### నిష్పాక్షిక విచారణ జరపాలి

రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. 1/70 చట్టాన్ని అడ్డుపెట్టుకుని లెటర్‌ప్యాడ్‌లతో బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆదివాసీల ఆవాస హక్కులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వివాదాల పేరుతో అధికారులను బెదిరించే వారిపైనా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నిష్పాక్షిక విచారణ జరపాలని, లేనిపక్షంలో ఏజెన్సీ పరిధిలో ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్థానిక ఆదివాసీ సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు.

# లంచాల 'మామూళ్లు'.. ప్రజాప్రతినిధుల 'అభయం'

- పెద్దపల్లి జిల్లా లో రూ. 256 కోట్ల బియ్యం దోపిడీ!
- 56 మిల్లుల్లో 6.83 లక్షల క్వింటాళ్ల బియ్యం గాయబ్
- రూ. 256 కోట్ల ప్రజాధనం పక్కదారి!
- ప్రజాప్రతినిధుల వెన్నుదన్ను
- అధికారుల లంచాల దాహం
- మిల్లర్లకు రాజకీయ రక్షణ కవచం!
- తాజా నివేదికపై దాగుడుమూతల పర్వం
- ప్రశ్నిస్తే ఫోన్లు కట్ చేస్తున్న బాధ్యతాయుత అధికారులు!

**ప్రజా వాయిస్ పెద్దపల్లి** పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం కోట్లు వెచ్చించి సేకరించిన ధాన్యం మిల్లర్ల ఖాతాల్లోకి చేరి పక్కదారి పడుతోంది. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) పేరిట జరుగుతున్న మాయాజాలం రూ. 256 కోట్లకు పైగానే చేరినట్లు రికార్డులు వేడెక్కిస్తున్నాయి. ఇన్నాళ్లూ అగ్గిపెట్టె సైజులో ఉండే చిన్న రైస్ మిల్లుల నుంచి భారీ పరిశ్రమల వరకు కోట్ల విలువైన ధాన్యాన్ని అప్పగించడంలో అధికారులు ప్రదర్శించిన 'ఔదార్యం' వెనుక పెద్ద ఎత్తున మామూళ్ల పండగ జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### 56 మిల్లులు.. 6.83 లక్షల క్వింటాళ్ల బియ్యం గాయబ్!


2019 నుండి 2024 (2018–19 రబీ – 2023–24 రబీ) మధ్య కాలంలో జిల్లాలోని 56 రైస్ మిల్లులు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 6,83,372 క్వింటాళ్ల బియ్యాన్ని బకాయి పడ్డాయి. సుగ్లాంపల్లి లక్ష్మి ఇండస్ట్రీస్ రూ. 54 కోట్లు, మారుతి ఇండస్ట్రీస్ రూ. 17 కోట్లు, సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రూ. 16.5 కోట్లు, సత్య గణేష్ ఇండస్ట్రీస్ రూ. 13 కోట్లు, ఎస్సార్‌ఆర్ ఇండస్ట్రీస్ రూ. 10.2 కోట్ల చొప్పున బాకీ పడి దర్జాగా తిరుగుతున్నాయి. ఇక మంథనిలోని పవన్ సుత రైస్ మిల్లు కథ మరీ విచిత్రం. కేవలం రూ. 9.82 కోట్ల విలువైన బియ్యం బకాయి పడితే, 25 శాతం పెనాల్టీతో కలిపి మొత్తం రూ. 12.28 కోట్లకు చేరింది. ఈ మిల్లులోని బియ్యాన్ని శ్రీలక్ష్మి ఎంఆర్‌ఎం మిల్లుకు అక్రమంగా తరలించినట్లు తేలింది. అసలు మిల్లు సామర్థ్యం ఎంత? పీపీసీ ట్రక్ చిట్టీలు, వే బిల్లులను ప్రతి నెలా తనిఖీ చేయాల్సిన అధికారులు ఇన్నాళ్లూ నిద్రపోతున్నారా అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

### ప్రజాప్రతినిధుల వెన్నుదన్ను.. అధికారుల లంచాల దాహం!

ఇంత పెద్ద కుంభకోణం వెనుక ప్రజాప్రతినిధుల రాజకీయ ఒత్తిళ్లు, సివిల్ సప్లై అధికారుల లంచాల దాహమే కారణమనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల అభయహస్తం ఉండటంతోనే మిల్లర్లు ప్రభుత్వ బియ్యాన్ని ప్రైవేటు మార్కెట్లో అమ్ముకొని కోట్లు గడిస్తున్నారని సమాచారం. భౌతిక తనిఖీల గాలివాటం క్షేత్రస్థాయిలో ఫిజికల్ వెరిఫికేషన్ (భౌతిక తనిఖీలు) నిర్వహించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తప్పుడు నివేదికలు సమర్పించినట్లు తెలుస్తోంది.

### నివేదికల దాగుడుమూతలు

ఎంత రికవరీ చేశారనే తాజా నివేదికను పౌరసరఫరాల శాఖ బయటపెట్టకపోవడం, విలేకరులు ప్రశ్నిస్తే ఫోన్లు కట్ చేయడం అధికారుల పాత్రపై అనుమానాలను మరింత బలపరుస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆర్‌ఆర్ యాక్ట్ ప్రయోగించి మిల్లులను సీజ్ చేయడంతో పాటు, ఈ స్కామ్‌లో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, లంచగొండి అధికారులపై సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



STATEMENT SHOWING THE DETAILS OF DEFAULT MILLS PEDDAPALLI DISTRICT

Qty in qtls

| SNO | SEASON | MILL NAME | LOCATION | DEFAULTED QTY | Default Amount |
|---|---|---|---|---|---|
| 1 | Khariff 23-24 | Abhaya Venkateshwara BMRM | Mulasala | 740.35 | 2853143 |
| 2 | Khariff 23-24 | Anjana Inds | Kandunooripalli | 5868.16 | 22614561 |
| 3 | Khariff 23-24 | Annapurna MMRM | Ladnapur | 389.50 | 1501035 |
| 4 | Khariff 23-24 | Bhavani Inds | Bottavanaparthi | 5090.12 | 19616184 |
| 5 | Rabi 23-24 | Bhavani Inds | Bottavanaparthi | 18602.40 | 71689477 |
| 6 | Khariff 21-22 | Chennakeshava Traders C/o Rajamatha Inds | Katnapalli | 7514.26 | 26162634 |
| 7 | Rabi 23-24 | Dhanalaxmi Inds. | Katnapalli | 6086.98 | 23457845 |
| 8 | Khariff 23-24 | Ekaveera Inds | Chikurai | 215.25 | 829521 |
| 9 | Rabi 23-24 | Gokul Industries | Neerukulla | 15723.12 | 60593376 |
| 10 | Rabi 23-24 | Janakirama Inds | Poosala | 10906.53 | 42031306 |
| 11 | Khariff 23-24 | Laxmi Industries | Suglampalli | 5073.76 | 19553121 |
| 12 | Rabi 21-22 | Laxmi Industries | Suglampalli | 103160.17 | 359175990 |
| 13 | Rabi 23-24 | Laxmi Industries | Suglampalli | 47298.01 | 182275959 |
| 14 | Khariff 23-24 | Laxmi Industries | Siddipally | 4734.02 | 18243855 |
| 15 | Khariff 23-24 | Limra Jaleel Rice Mill | Kannala | 8932.77 | 34424881 |
| 16 | Khariff 21-22 | Mallikarjuna Inds | Odela | 350.78 | 1221336 |
| 17 | Khariff 23-24 | Mallikarjuna Inds | Odela | 21293.51 | 82060418 |
| 18 | Khariff 22-23 | Maruthi Industries | Kuchirapalli | 46672.56 | 170104056 |
| 19 | Khariff 23-24 | Naveen MRM | Nimmanapalli | 6735.33 | 25956453 |
| 20 | Khariff 23-24 | Padmavathi Traders | Peddapalli | 9541.07 | 36769140 |
| 21 | Khariff 21-22 | Pavanasutha Industries | Manthani | 12705.81 | 44238204 |
| 22 | Rabi 21-22 | Pavanasutha Industries | Manthani | 15513.94 | 54013288 |
| 23 | Khariff 23-24 | Radha Krishna Rice Mill | Kolanur | 329.32 | 1269113 |
| 24 | Khariff 21-22 | Royal Inds | Vennampalli | 266.87 | 929170 |
| 25 | Khariff 23-24 | Royal Inds | Vennampalli | 3526.47 | 13590217 |
| 26 | Rabi 21-22 | Sai Hanuman Inds | Suddala | 1030.46 | 3587792 |
| 27 | Rabi 23-24 | Sai Hanuman Inds | Suddala | 2887.85 | 11129113 |
| 28 | Rabi 23-24 | Sai Krishna MRM | Katnapalli | 1094.65 | 4218547 |
| 29 | Rabi 23-24 | Sai Mahalaxmi Inds | Katnapalli | 42933.13 | 165454666 |
| 30 | Khariff 23-24 | Sai Srinivasa Inds | Sabbitham | 16972.20 | 65407046 |
| 31 | Khariff 23-24 | Sai Surya Traders | Kannala | 4770.92 | 18386072 |
| 32 | Khariff 23-24 | Salam Inds | Chandanapur | 15005.21 | 57826715 |
| 33 | Rabi 23-24 | Satya Ganesh Inds | Kadambapur | 33707.63 | 129901654 |
| 34 | Rabi 23-24 | Soubhagyalaxmi Inds | Poosala | 15803.79 | 60904262 |
| 35 | Rabi 19-20 | Sri Laxmi PBRM | Suraihapalli | 242.48 | 785263 |
| 36 | Khariff 22-23 | Sri Laxmi Prasanna Inds | Manthani | 289.90 | 1056582 |
| 37 | Khariff 23-24 | Sri Laxmi Prasanna Inds | Manthani | 25787.63 | 99379753 |
| 38 | Khariff 23-24 | Sri Raja Rajeshwara Inds | Gangapuri | 14576.36 | 56174034 |
| 39 | Khariff 21-22 | Sri Rama Agro Inds | Bompalli | 359.81 | 1252765 |
| 40 | Khariff 23-24 | Sri Rama Agro Inds | Bompalli | 9843.02 | 37932801 |
| 41 | Khariff 21-22 | Sri Rama MR & OM | Peddapalli | 289.83 | 1009109 |
| 42 | Khariff 23-24 | Sri Sai Inds | Mallepalli | 4672.91 | 18008347 |
| 43 | Khariff 23-24 | Sri Seetharamanjaneya BMRM | Gouthaminagar | 642.66 | 2476650 |
| 44 | Khariff 23-24 | Sri Thulasi MRM | Kachapur | 6233.90 | 24024061 |
| 45 | Khariff 22-23 | Sri Venkata Sai Inds., | Kuchirajpalli | 9852.20 | 35907601 |
| 46 | Rabi 18-19 | Sri Venkateshwara Traders C/o Aadivaraha Inds | Rangampalli | 5976.66 | 18465037 |
| 47 | Rabi 23-24 | Srinidhi Inds | Katnapalli | 12110.15 | 46669797 |
| 48 | Rabi 23-24 | SRR Inds | Appannapet | 26660.05 | 102741863 |
| 49 | Khariff 22-23 | Thulja Bhavani Inds | Goliwada | 358.95 | 1308247 |
| 50 | Khariff 23-24 | Thulja Bhavani Inds | Goliwada | 21637.91 | 83387668 |
| 51 | Khariff 23-24 | Uma Inds., | Manthani | 9959.79 | 38382818 |
| 52 | Rabi 23-24 | Umamaheshwara Inds | Godavarikhani | 12062.42 | 46485866 |
| 53 | Khariff 23-24 | Vajeed Raw Rice Mill Industries | Thurkalamaddikunta | 16947.94 | 65313575 |
| 54 | Rabi 19-20 | Veeranjaneya Industries | Peddabonkur | 541.87 | 1754836 |
| 55 | Khariff 23-24 | Vijaya Raja Rice Mill | Gouthamnagar | 1186.96 | 4574272 |
| 56 | Khariff 23-24 | Vijaya Sri Inds | Peddapalli | 11662.60 | 44945043 |
| | | | | 683372.27 | 2564026138 |

# రాంపల్లి దాయరలో మట్టి మాఫియా జోరు..!

- అనుమతుల్లేకుండా రాత్రింబవళ్లు అక్రమ తవ్వకాలు
- కొండలను తవ్వుతూ.. బండరాళ్లను బ్లాస్టింగ్ చేస్తున్న మాఫియా
- దొంగ కరెంటుతో కంప్రెషర్లు, యంత్రాల నిర్వహణ
- మూడు టిప్పర్లు సీజ్ .. మిగతా యంత్రాలపై చర్యలేవంటూ స్థానికుల ఆగ్రహం





**ప్రజావాయిస్, కీసర:**కీసర మండల పరిధిలోని రాంపల్లి దాయర కేఎల్ఆర్ ఇండస్ట్రీ ప్రాంతంలో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్వే నంబర్లు 633, 639 పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రింబవళ్లు కొండలను తవ్వుతూ మట్టి, మొరం తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బండరాళ్లను బ్లాస్టింగ్ చేస్తుండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు భయాందోళనకు గురవుతున్నారని చెబుతున్నారు.

### దొంగ కరెంటుతో యంత్రాల నిర్వహణ..?

సమీపంలోని వ్యవసాయ పొలాల నుంచి అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకుని కంప్రెషర్లు, ఇతర యంత్రాలను నడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా భారీ శబ్దాలతో బ్లాస్టింగ్ చేస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

### మూడు టిప్పర్లు సీజ్ .. మిగతా యంత్రాల సంగతేంటి.?

రెండు రోజుల క్రితం రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్ లారీలను సీజ్ చేశారు. అయితే అక్కడే ఉన్న హిటాచీలు, కంప్రెషర్లు, ఇతర వాహనాలపై చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తనిఖీల అనంతరం కూడా తవ్వకాలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

### రాజకీయ అండదండలపై ఆరోపణలు

మట్టి తవ్వకాల వెనుక ఓ నయా రాజకీయ నాయకుడి అండదండలు ఉన్నాయనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది. అధికారులు సైతం సదరు నాయకుడి ప్రభావానికి లోబడి వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత రాజకీయ నాయకుడి వాదన తెలియాల్సి ఉంది.

### ఫిర్యాదులతో మళ్లీ రంగంలోకి అధికారులు

స్థానికుల ఫిర్యాదులతో రెవెన్యూ అధికారులు మరోసారి ఘటనా స్థలాన్ని పరిశీలించి అక్రమ తవ్వకాలు, విద్యుత్ వినియోగంపై వివరాలు నమోదు చేసుకున్నారు. తవ్వకాలు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ యాదగిరి అక్కడ లేకపోవడంతో ఫోన్‌లో సంప్రదించి హెచ్చరించారు. అక్రమ తవ్వకాలు, నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వినియోగంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయడంతోపాటు విద్యుత్ చౌర్యంపై కూడా సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

- సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్....



**ప్రజా వాయిస్/ నాగార్జునసాగర్:** తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిఆర్ఎస్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్ట నెల్లికల్ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుంది మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మిర్యాలగూడ ఆర్డిఓ రమణారెడ్డి తో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఈ సందర్భంగా నెల్లికల్ ప్రాంత ప్రజలకు భూములు కోల్పోయిన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు జీవో ప్రకారం ప్రతి ఒక్క రైతుకు ఎంత భూమి కోల్పోతున్నారో వారిని గుర్తించి గుంటకు గతంలో ఎంత డబ్బులు చెల్లిస్తున్నారో అదే విధంగా మిగతా భూములు కోల్పోయిన ప్రతి రైతుకు అదేవిధంగా డబ్బులు చెల్లించాలని లేనిపక్షంలో బి ఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు ప్రాజెక్టు దగ్గర చేస్తామని హెచ్చరించారు భూములు కోల్పోయిన రైతులకు 12 కోట్లు నిధులు విడుదల కావడంతో అందులో కేవలం అరాకొర మాత్రమే మూడు కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నారని మిగతా తొమ్మిది కోట్ల రూపాయలు ఏమై పోతున్నాయో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని ఆ నిగూఢ రహస్యమేందో తేల్చాలని విమర్శించారు రైతులెవరు అధైర్య పడకుండా అందరికీ న్యాయం జరిగేలా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మీరు భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం నుండి వచ్చే తక్కువ చెక్కుల రూపంలో ఇస్తున్న డబ్బులను ఎవరు తీసుకోవద్దని అన్నారు ఒక గుంటకు సుమారు 58,932రూపాయల ఆర్థిక సాయం అందిస్తేనే చెక్కులు తీసుకోవాలని అన్నారు లేనిపక్షంలో రైతులకు అన్యాయం చేస్తే పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఉద్యమిస్తామని చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిడిగం నాగయ్యముదిరాజ్, కూరాకుల వెంకటేశ్వర్లు,యల్లాపురం సర్పంచ్ రావులపాటి రాజు, మండలరైతు నాయకుడు పగడాల పెద్దిరాజు, వీరబోయిన మల్లికార్జున్, శాగం కోటిరెడ్డి, జటావత్ బిచ్చు నాయక్, వడ్డె సతీష్ రెడ్డి, బిచ్చు నాయక్, రమావత్ హోన్మ నాయక్, బుయ్య సైదయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, సాయి, రెడ్యానాయక్, సైదా చారీ, రావులపాటి యల్లయ్య మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు రైతునాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు....

# వరంగల్ పోలీస్ కమీషనరేట్‌లో భారీగా ఇన్‌స్పెక్టర్ల స్థానచలనం

**పాలనా సౌలభ్యం పేరిట 22 మందికి కొత్త బాధ్యతలు..**

**తక్షణమే అమల్లోకి వచ్చేలా ఉత్తర్వుల జారీ!**

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి**
వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విస్తృత స్థాయి నియామకాలు చేపడుతూ 22 మంది ఇన్‌స్పెక్టర్లను వివిధ పోలీసు స్థానాలు, ప్రత్యేక విభాగాలకు మారుస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో భాగంగా వెయిటింగ్ ఫర్ పోస్టింగ్ (వి.ఆర్)లో ఉన్న ఎస్.శ్రీనివాస్‌ను స్టేషన్ ఘన్‌పూర్ ఎస్‌హెచ్‌ఓగా నియమించగా, అక్కడ పనిచేస్తున్న జి.వేణును రఘునాథపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, ఇక్కడి ఎ.శ్రీనివాస్‌ను సిఎస్బీ విభాగానికి పంపడం జరిగింది. టాస్క్ ఫోర్స్‌లో బాధ్యతలు నిర్వహించిన పి.దేవేందర్ నర్మెట్ట సర్కిల్‌కు, సీపీటీసీలోని టి.రవికుమార్‌ను వరంగల్-జనగాం మహిళా ఠాణా (డబ్ల్యూపీఎస్-2) ఇన్‌ఛార్జ్‌గా నియమించగా, అక్కడ ఉన్న ఎ.సువర్ణ సిసీఎస్ విభాగానికి మారారు. టాస్క్ ఫోర్స్ అధికారి పి.మాంగీలాల్‌ను మిల్స్ కాలనీ ఠాణాకు జతచేస్తూ, కమిషనరేట్‌కు వచ్చిన భరత్ సుమన్‌ను పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, ఇక్కడ పనిచేసిన వి.జానకిరామ్ రెడ్డిని సిఎస్బీకి కేటాయించారు. ఐటీ కోర్ సెల్‌లోని ఎ.ప్రవీణ్ కుమార్ స్థానంలో టీ.కిరణ్‌ను పిసిఆర్ నుంచి మారుస్తూ, వి.ఆర్.లోని ఎ.ప్రవీణ్ కుమార్‌ను పరకాల ఎస్‌హెచ్‌ఓగా, అక్కడ ఉన్న వి.క్రాంతి కుమార్‌ను టాస్క్ ఫోర్స్‌కు కేటాయించారు. వరంగల్‌కు వచ్చిన అనుముల శ్రీనివాస్‌ను ధర్మసాగర్ ఎస్‌హెచ్‌ఓగా, టాస్క్ ఫోర్స్ నుంచి జి.బాబులాల్‌ను ఆత్మకూరుకు, అక్కడ విధులు నిర్వహించిన ఆర్.సంతోష్‌ను పర్వతగిరి సర్కిల్‌కు పంపడం జరిగింది. పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్‌ను టాస్క్ ఫోర్స్‌కు, వి.ఆర్.లోని కె.శ్రీనును ఎల్కతుర్తికి, పి.రమేష్‌ను హనుమకొండ మహిళా స్టేషన్ (డబ్ల్యూపీఎస్-1) ఎస్‌హెచ్‌ఓగా, ఇక్కడ పనిచేసిన కె.సూర్యప్రసాద్‌ను సీటీసీకి మారుస్తూ ఆదేశాలిచ్చారు. అలాగే వి.ఆర్.లో ఉన్న కె.సాయిరమణను సిఎస్బీలోని ఔషధ నియంత్రణ (డ్రగ్ కంట్రోల్) బృందానికి, సీసీఆర్‌బీలోని వై.సంజీవరావును వర్ధన్నపేట సర్కిల్‌కు, అక్కడి సీఐ కె.శ్రీనివాసరావును సీసీఆర్‌బీకి బదిలీ చేస్తూ కమిషనరేట్ పరిధిలో సదరు మార్పులు చేపట్టారు.




# ఓ పి ఎస్ అమలు చేయాల్సిందే..

**ఎస్టియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రాథోడ్**

**ప్రజా వాయిస్ నిజాంపేట్:**
టీజీ ఈ జేఏసీ రాష్ట్ర నాయకత్వం మరియు స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర న్యాయకత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ ఫస్ట్ పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా జడ్. పి. హెచ్ .ఎస్ నిజాంపేట్ పాఠశాలలు మహా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు ఇస్తూ నిరసన తెలిపినట్టు ఎస్టీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు , సీనియర్ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ గ, దేవి సింగ్ గురూజీ, మారుతి , విట్టల్ నాయక్, తాటికొండ విజయ్ కుమార్, నారాయణ, శివాజీ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన ఎస్ఐలకు ఘన సన్మానం

**పోలీస్ అధికారుల సేవలు చిరస్మరణీయం**

**-పదవీ విరమణ అనంతరం అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా కృషి**

**గడ్డం క్రాంతి కుమార్**

**పోలీసు అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు.**

**ప్రజా వాయిస్ ములుగు జిల్లా;, సెప్టెంబర్ 1:/**
ములుగు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ-2గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఇమ్మానుయ్యేల్, అలాగే ఎస్ఐ (పీసీఆర్) సారమళ్ళు'లను ములుగు జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం క్రాంతి కుమార్ మాట్లాడుతూ..... పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమని, వారి సేవలను ఎల్లప్పుడూ గౌరవంగా గుర్తుంచుకుంటామని తెలిపారు

పదవీ విరమణ ప్రయోజనాలు త్వరగా అందేలా కృషి:
పదవీ విరమణ పొందిన అధికారులకు రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలపై జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకున్నామని తెలిపారు. వారి దస్త్రాల్లో ఎలాంటి లోపాలు లేకుండా సంబంధిత విభాగంలో పూర్తి వివరాలను పరిశీలించి, వారికి రావాల్సిన ప్రయోజనాలు త్వరగా అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన ఇమ్మానుయ్యేల్, సారమళ్ళు సార్లకు ఆరోగ్యకరమైన, సుఖసంతోషాలతో కూడిన భవిష్యత్



జీవితం ఉండాలని ములుగు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పీలు రవీందర్, కిషోర్ కుమార్, సీఐలు సురేష్, స్వామి, ఈసీ మెంబర్లు పెండ్యాల శంకర్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



# రూ.5 కోట్ల ఆరోపణలకు బొల్లం సమాధానం చెప్పాలి

**ముందు మీ చరిత్ర చూసుకోండి..**

**తర్వాత ఇతరులపై విమర్శలు చేయండి: కాంగ్రెస్ నేత రావెళ్ల కృష్ణారావు ధ్వజం**

**ప్రజా వాయిస్,కోదాడ:**
మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ నేతలు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. ఇతరులపై ఆరోపణలు చేసే ముందు తనపై ఉన్న రూ.5 కోట్ల ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌లో ఉంటూ కాంగ్రెస్ నుంచి రూ.5 కోట్లు తీసుకున్నారనే ఆరోపణలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను మోసం చేసి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుని అందుబాటులో లేకుండా పోయారనే ఆరోపణలకు కూడా వివరణ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ నాయకులపై వ్యక్తిగత, అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముందు గతాన్ని బయటపెట్టండి.. ఆ తర్వాత ఇతరులపై మాట్లాడండి అని రావెళ్ల కృష్ణారావు అన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్

# అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా వి. నవీన్ కుమార్ విజయం**

**- సీపీ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసిన విజేతలు**

**ప్రజా వాయిస్ గోదావరిఖని**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ ఎన్నికల్లో శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ (291) వి. నవీన్ కుమార్ తన సమీప ప్రత్యర్థి, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాంచందర్‌పై 5 ఓట్ల మెజార్టీతో రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు నోడల్ అధికారి, అదనపు డీసీపీ కె.శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ ఎన్నికలు జరిగాయి. అదనపు డీసీపీ శ్రీనివాస్, ఏసీపీలు నాగేంద్ర గౌడ్, రమేష్, ఏఓ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్, ఎస్ఐ చంద్రశేఖర్‌లు ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించారు. ఎన్నికల ఏర్పాట్లను సీపీ స్వయంగా పరిశీలించి పారదర్శకమైన ప్రక్రియకు తగిన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ ఓటింగ్ ప్రక్రియలో వివిధ హోదాల్లో ఉన్న 70 మంది పోలీస్ అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా చొరవ చూపాలని సూచించారు. బాధ్యతాయుతంగా పనిచేస్తూ తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# వెల్టూర్ గ్రామ ఉపసర్పంచ్ పవిత్ర మృతి..

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**ప్రజా వాయిస్,సంగారెడ్డి :**
సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామ ఉపసర్పంచ్ నాయి కోటి పవిత్ర అనారోగ్యంతో గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు చింత ప్రభాకర్ వెల్టూర్ గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా పవిత్ర మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. పవిత్ర మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొంట కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ నాయకులు గడీల సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచులు గడ్డమీద సత్యనారాయణ, పబ్బతి లక్ష్మారెడ్డి, యాదయ్య, మధు, పాపయ్య, వార్డు సభ్యులు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై కక్షసాధింపు చర్యలు ఆపాలి!

**హల్ద్వానీ ఘటనను నిలదీస్తే కేసులా?:**

**నేలకొండపల్లిలో హోరెత్తిన కాంగ్రెస్ నిరసన**

**రాహుల్ గాంధీపై అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి: మండల అధ్యక్షుడు కొడాలి గోవిందు.**

**ప్రజా వాయిస్ ఖమ్మం:**
కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమరభేరి మోగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు నిర్వహించిన నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.ధర్నానుద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ ముగిశాక, కొందరు అగ్రవర్ణ భావజాలంతో మైదానాన్ని శుద్ధీకరణ చేయడాన్ని రాహుల్ గాంధీ ప్రశ్నించారని గుర్తుచేశారు. దేశంలో నేటికీ కొనసాగుతున్న కుల వివక్షను ఎండగట్టి, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం గళమెత్తిన రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని మండిపడ్డారు. వివక్షకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, బాధితుల పక్షాన నిలిచిన నాయకుడిపై వేధింపులకు దిగడం సిగ్గుచేటన్నారు. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా, తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు,



రామచంద్రాపురం సర్పంచ్‌లు దుద్దెల పవన్, పైనంపల్లి సర్పంచ్ కుక్కల నరేష్, వార్డ్ మెంబర్ తోట వాసు, రోహిత్ పార్టీ ముఖ్య నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, నల్లాని మల్లికార్జున్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఈవూరి శ్రీనివాస్ రెడ్డి, నంబూరి రామారావు, ఆరెకట్ల గురవయ్య, , షేక్ ఖాజా, రాయపూడి నవీన్, పసుపులేటి ఉపేందర్, ఎస్కే మదర్, లక్కమ్ ఏడుకొండలు, జంగం లక్ష్మీనారాయణ, గరిడేపల్లి రామారావు, వడ్డే విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ దిన్నె లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

**వర్షాలు కురుస్తూ రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారినీమొక్కులు తీర్చుకున్న గ్రామ సర్పంచ్ దొడ్డ కవిత**

**ప్రజా వాయిస్.. వనపర్తి**
వనపర్తి జిల్లావీపనగండ్ల మండలం గోపాలదిన్నె గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలను గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.ఈ బోనాల ఉత్సవాల్లో గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత మాట్లాడుతూ,,,రైతులు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు.యువతీ యువకులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో బోనాల ఉత్సవాలు ఘనంగా, జయప్రదంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో డి బాల్ రెడ్డి, గ్రామ పెద్దలు మహిళలు, యువతి యువకులు ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వనజీవి 'కృష్ణమూర్తి' హరిత సంకల్పం

**- మొక్కల పెంపకంతో పాటు మూగజీవాలకు నీటి తొట్టి ఏర్పాటు**

ప్రజా వాయిస్ మంథని



పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి, ప్రకృతి ప్రేమికుడు గట్టు కృష్ణమూర్తి తన సొంత ఖర్చులతో పచ్చదనాన్ని పెంపొందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పురపాలక పరిధిలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడమే కాకుండా, పశువుల నుండి కాపాడేందుకు కర్రలు, పాత చెప్పులతో వినూత్న రక్షణ కవచాలను ఏర్పాటు చేస్తున్నారు. ?ఎండల తీవ్రతకు మూగజీవాలు, పక్షులు అల్లాడిపోకుండా నాటిన మొక్కల వద్ద నీళ్ల తొట్టిని ఏర్పాటు చేసి తన ఉదారతను చాటుకున్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా మొక్కలు నాటాలని, మంథనిని 'హరిత మంథని'గా మార్చడమే తన ఆశయమని ఆయన తెలిపారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

**నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుంది.**

**మైలారం గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన సర్పంచి వేణు**



ప్రజా వాయిస్/రాయపర్తి

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో మంగళవారం పేద, ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో అండగా నిలుస్తుందని మైలారం గ్రామ సర్పంచ్ చిర్ర వేణు అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం మైలారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సీ ఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిర్ర వేణు మాట్లాడుతూ.. అనారోగ్యం, వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లేతకుల రత్నాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉల్లెంగల యాదగిరి, బీరం వెంకటరెడ్డి, పగిడిపెల్లి భీమారెడ్డి, డాక్టర్ ఉల్లెంగల యాకయ్య, తుమ్మ మహబూబ్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంపై హర్షం వ్యక్తం చేశారు.

# యూరియా యాప్‌ను రద్దు చేయాలి

**లేకుంటే రైతులతో భారీ ఆందోళన: మాజీ ఎంపీటీసీ కొరివి నర్సింలు**

ప్రజావాయిస్ బీబీపేట, సెప్టెంబర్ 1 :

యూరియా బుకింగ్ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపీటీసీ కొరివి నర్సింలు అన్నారు. యూరియా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు బుక్ చేసుకోవాలో రైతులకు ముందస్తు సమాచారం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతు స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి రైతులకు సులభంగా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



# పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలి

**- ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఫౌండేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

ప్రజా వాయిస్,సంగారెడ్డి :

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు కష్టపడి చదువుతూ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్, ఇతర సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, పోలీస్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పోటీ పరీక్షకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతున్నారని, అందువల్ల పోటీని చూసి నిరుత్సాహపడకుండా వంద శాతం శ్రమ, ఏకాగ్రత, పట్టుదలతో లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. పోటీ పరీక్షలకు అవసరమైన నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడంతో పాటు ప్రతిరోజూ నిర్ణీత సమయాన్ని కేటాయించి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని అన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం సాధించడం సాధ్యమే అని కలెక్టర్ విద్యార్థులకు ఉద్బోధించారు. జీవితంలో ప్రతి రంగంలోనూ సమస్యలు, సవాళ్లు ఉంటాయని, వాటిని అధిగమించే మన దృక్పథంపైనే వాటి ప్రభావం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యలను చూసి వెనుకడుగు వేయకుండా వాటిని అవకాశాలుగా మలుచుకుని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే వరకు నిరంతరంగా కృషి చేయాలని, విజయం సాధించాలనే నమ్మకంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం కలెక్టర్ బీసీ స్టడీ సర్కిల్‌లోని క్లాస్‌రూమ్‌లు, స్టడీ మెటీరియల్, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అధ్యయన వాతావరణాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా చూడాలని, అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని, స్టడీ సర్కిల్‌లోని సదుపాయాలను మరింత మెరుగుపరచాలని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షల విధానం, సిలబస్, ప్రాథమిక అంశాలు, సాధారణ అవగాహన తదితర అంశాల్లో అవసరమైన మార్గదర్శకత్వం లభించనుందని బిసి సంక్షేమ అధికారి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, శిక్షకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# ఏటూరునాగారం సమస్యలు పరిష్కరించాలి

**అదనపు పారిశుధ్య సిబ్బంది, చెత్త సేకరణ వాహనాలు మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన లక్ష్మణ్ బాబు, సర్పంచ్ శ్రీలత**

**ప్రజా వాయిస్ ములుగు జిల్లా; ఏటూరునాగారం మండలం:/**

ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీలో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణకు అదనపు సిబ్బంది, చెత్త సేకరణ వాహనాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావుకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం వేగంగా విస్తరిస్తుండటంతో సుమారు 3,600 నివాస గృహాలకు పారిశుధ్య సేవలు అందించడంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. 22 కిలోమీటర్ల పరిధి కలిగిన గ్రామంలో ప్రస్తుతం 16 మంది పారిశుధ్య సిబ్బంది మాత్రమే ఉన్నారని, అదనంగా 30 మంది సిబ్బందిని మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో 66 నీటి ట్యాంకులు, 1,420 వీధి దీపాల నిర్వహణకు తగిన సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రెండు ట్రాక్టర్లకు అదనంగా మరో రెండు హైడ్రాలిక్ చెత్త సేకరణ వాహనాలు మంజూరు చేయాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణ, భూక్యా జంపన్న, వినయ్ కుమార్, మల్కా రమేష్, తాడూరి రఘు, దయ్య అశోక్, రమేష్ రెడ్డి, లింగాల రమణారెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 1.. పెన్షన్ విద్రోహ దినం

**సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**

**ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం పాత పెన్షన్ విధానం అమలు చేయాలి: జేఏసీ**

**నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన.. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం**

ప్రజా వాయిస్ ములుగు జిల్లా:/

సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ములుగు జిల్లా ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా చైర్మన్ పోలురాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి సీపీఎస్ విధానానికి



వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ కే. జీవన్ కుమార్ మాట్లాడుతూ..... పాత పెన్షన్ విధానం ఉద్యోగుల హక్కు అని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ అదనపు కలెక్టర్ మహేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవికాంత్, జేఏసీ డిప్యూటీ కన్వీనర్, కార్యదర్శి చైతన్య, డీటీఎఫ్ ఆదిరెడ్డి, యూటీఎఫ్ సమ్మారావు, ఉదయ్ కుమార్ రెడ్డి, కుమారస్వామి, మధుసూదన్ అహ్మద్, యశ్వంత్, సరిత, ప్రదీప్, పిట్టల రవి, అనిల్, భాస్కర్, వినయ్, బి. యశ్వంత్, జి. రమేష్, సునీత, సారయ్య తదితర ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉద్యోగ మిత్రులకు ములుగు జిల్లా ఉద్యోగుల జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటాలి..

**లక్ష్య నిర్ధారణ ముఖ్యం.**

**మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**

ప్రజా వాయిస్, సుల్తానాబాద్ : విద్యార్థినీ, విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటి తమ లక్ష్యాలను చేరుకోవాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మంగళవారం సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను బిరుదు రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

**బాలికల విభాగంలో పోటీలు**

మంగళవారం బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సురేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణప్రియ సంజీవ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, తిరుపతి, పేట కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ఖేల్ ఇండియా కోచ్ గెల్లు మధుకర్, వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్, వెంకటేష్, ఆసియా, శ్రీవాణి, సంధ్య, వెంకటలక్ష్మి, అంజలి, బొల్లి సత్యనారాయణ, శివ, సతీష్, జ్యోతి, ఇక్బాల్, సంపత్, రాజేష్, సునీత, అజ్జు, రాకేష్, రాజు, అజయ్, తోపాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ పై కేసు నమోదు అన్యాయం

ప్రజా వాయిస్- జైపూర్

జైపూర్ మండల కేంద్రంలో రాహుల్ గాంధీపై పెట్టిన కేసులను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టాయి. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిపై అక్రమంగా కేసు నమోదు చేయడం తీవ్ర అన్యాయమని తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంపై కాంగ్రెస్ నాయకులంతా తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంతెన లక్ష్మణ్ మాట్లాడుతూ... ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దళితుడనే భావనతో బీజేపీ నేతలు ఆయనను అవమానించారని, ఈ అన్యాయాన్ని ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీపై కేసులు బనాయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ధ్వజమెత్తారు. రాహుల్‌పై మోపిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చల్లా విశ్వంభర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేముల రవీందర్‌గౌడ్, కార్యదర్శులు సతీష్‌గౌడ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



## నారాయణఖేడ్ మండల పరిషత్ కార్యాలయంలో

# సర్వసభ్య సమావేశం

**హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**గ్రామాల్లోని రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు, రైతుల సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే విస్తృత సమీక్ష**

**సర్పంచులు, ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తెచ్చిన స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులకు కీలక ఆదేశాలు**

**ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టీకరణ**

**గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి వ్యాఖ్య**

ప్రజా వాయిస్ నారాయణఖేడ్

నారాయణఖేడ్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నారాయణఖేడ్ మండల సర్వసభ్య సమావేశానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు మరియు రైతుల సమస్యలపై అధికారులు, సర్పంచులతో ఎమ్మెల్యే సుదీర్ఘంగా సమీక్షించారు. గ్రామాల నుంచి సర్పంచులు, ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై



ఆయా శాఖల అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని, అందరూ సమన్వయంతో పనిచేసి నారాయణఖేడ్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేసి

# పకడ్బందీగా పూర్తి చేయాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

ప్రజా వాయిస్ బెల్లంపల్లి రూరల్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలములోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పకడ్బందీగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి సందర్శించిన ఆయన, అక్కడ కొనసాగుతున్న భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన



అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

## పేదల ఆరోగ్యమే లక్ష్యం..

# పాలకుర్తిలో కిడ్నీ వ్యాధులపై ఉచిత వైద్య పరీక్షలు

**ప్రజలకు అవసరమైన సమయంలో వైద్య సేవలు అందించడమే నిజమైన ప్రజాసేవ**

**పేద కుటుంబాలు ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బంది పడకూడదన్నదే మా లక్ష్యం.**

**పాలకుర్తి సర్పంచి కమ్మగాని విజయ**

ప్రజా వాయిస్ /పాలకుర్తి(సెప్టెంబర్ 01)

పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ మరో ప్రజాహిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అంజలి కిడ్నీ కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో సర్పంచ్ ఆధ్వర్యంలో కిడ్నీ సంబంధిత వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. కిడ్నీ వ్యాధులు ప్రారంభ దశలో గుర్తించకపోతే తీవ్ర ఆరోగ్య




సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో పరీక్షలు నిర్వహించడం ఎంతో కీలకమని ఈ సందర్భంగా తెలిపారు. ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద, సామాన్య ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు అందించడం ద్వారా వారికి ఆరోగ్య భరోసా కల్పించారు. ప్రజలకు అవసరమైన సమయంలో వైద్య సేవలు అందించడమే నిజమైన ప్రజాసేవ. పేద కుటుంబాలు ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బంది పడకూడదన్నదే మా లక్ష్యం"అని సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిండ్ల కవితా శోభన్ బాబు, కమ్మగాని సుధాకర్ గౌడ్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, గ్రామ కార్యదర్శి ఆర్ . శ్రీనివాసరెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది పరంజ్యోతి కమ్మగాని వెంకటేష్ పసులాది ప్రశాంత్ నాగులంచ మధు పాల్గొన్నారుఈ కార్యక్రమానికి సహకరించిన అంజలి కిడ్నీ కేర్ హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులు సిబ్బందికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఏఎన్ఎం సుమిత్ర ను సస్పెండ్ చేయాలి

**ఆశా వర్కర్లను అనవసర ఇబ్బందులకు గురి చేయొద్దు**

**ఉన్నతాధికారులు విచారణ చేయాలి**

**సిఐటియుజిల్లా అధ్యక్షులు R N రమేష్ డిమాండ్**

ప్రజా వాయిస్.. వనపర్తి

వనపర్తి జిల్లా పాన్గల్ మండల కేంద్రంలో మంగళవారం రోజు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు పాన్గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి పాన్గల్ పిహెచ్సి దగ్గరికి ర్యాలీ నిర్వహించి షాగాపూర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం సుమిత్రపై చర్యలు తీసుకోవాలని ఆశా వర్కర్ల ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు R N రమేష్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు సునీత లు మాట్లాడుతూ మండల కేంద్రం వివిధ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు ఈరోజు మండల కేంద్రంలో ఐక్యమత్యంతో ధర్నా నిర్వహించారు. ఏఎన్ఎం సుమిత్ర ఆశా వర్కర్లపై అధికారం చెలాయిస్తూ, వారి విధుల విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వివిధ రకాలుగా వేధింపులకు పాల్పడుతూ



కించపరుస్తున్నారని అన్నారు. వారికి బిల్లు చేయకుండా జీరో బిల్లు చేయడం ఆశా వర్కర్స్ చరిత్రలో లేదని అన్నారు, అలాగే తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా, ఆశా వర్కర్లను అనవసర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎన్ఎం సుమిత్రపై తక్షణమే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ పాన్గల్ మండల పిహెచ్సి దగ్గర ధర్నా నిర్వహించి డాక్టర్ మైత్రి కి వినతి పత్రం అందజేశారు, జిల్లా డాక్టర్ డి ఎం హెచ్ ఓకి వివరించారు, డి ఎం హెచ్ ఓ తన ఛాంబర్ లో ఆశా కార్యకర్తలు, యూనియన్ నాయకులతో మాట్లాడుతూ పరిశీలన చేసి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, ఆశా వర్కర్స్ యూనియన్ పానగల్ మండల నాయకురాలు, శ్యామల, మహేశ్వరి, రేణుక, సుజాత, రామేశ్వరమ్మ, ప్రమీల, యాదమ్మ, మండలంలోని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

**- డీసీసీ అధ్యక్షుడు ధారా సింగ్**

ప్రజావాయిస్/వికారాబాద్:

రాహుల్ గాంధీపై కక్షపూరితంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలపై వివక్ష చూపుతోందని ఆరోపించారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడిగా సిరిగాద లక్ష్మీనర్సింహులు

ప్రజావాయిస్ దోమకొండ సెప్టెంబర్ 1:

కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం నూతన పాలకవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. సంఘ సభ్యుల సూచనల మేరకు ఆగస్టు 31న నిర్వహించిన సమావేశంలో పోటీలో ఉన్న అభ్యర్థుల నుంచి రహస్య పద్ధతిలో అభిప్రాయాలు సేకరించారు. మొత్తం 39 మంది మండల, పట్టణ, డివిజన్ ప్రతినిధుల అభిప్రాయాల ఆధారంగా నూతన జిల్లా అధ్యక్షుడిగా సిరిగాద లక్ష్మీనర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా బొమ్మరి రాజయ్య, కోశాధికారిగా సబ్బని ధర్మపురి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ ప్రకటించింది. జిల్లాలోని 24 మండలాలకు గాను 22 మండలాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ పట్టణాలు, మూడు డివిజన్ల ప్రతినిధులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. మిగతా జిల్లా కార్యవర్గాన్ని వివిధ మండలాల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాల మేరకు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ తెలిపింది. ఎన్నికల కమిటీ కన్వీనర్ గోనెల జగన్నాథం, కో-కన్వీనర్ క్యాతం సిద్ధరాములు, కన్వీనర్ గరదాసు గోవర్ధన్తో పాటు సభ్యులు పీవీ నరసింహం, నందాల రామచంద్రం, జజ్జరి మాణిక్యం, శంకర్, గూడూరు గంగయ్య, బోడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గత కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరన్ నరసయ్య, శేర్ల రాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చాట్ల రాజేశ్వర్ తదితరులు హాజరయ్యారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రీ సర్వే

**- తాండూరు ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి**



ప్రజావాయిస్/యాలాల్:

గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రీ సర్వే కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలో లక్ష్మీ నారాయణపూర్ గ్రామంలో భూ భారతి .భూ రీ సర్వే కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతులు భూసంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. చాలామంది రైతుల భూములు సర్వే నెంబర్లలో సరిగా ఉండకపోవటం భూమి క్షేత్రస్థాయిలో లేకపోవడం తదితర సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు రికార్డులో ఉన్న భూమి సాగులో ఉన్న భూమిలో సైతం చాలాచోట్ల వ్యత్యాసాలు ఉన్నాయన్నారు వీటిలో గ్రామ కంఠం భూములు ప్రభుత్వ భూములు అసైన్ భూములు పట్టా భూములను పూర్తిస్థాయిలో రీ సర్వే చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా యాలాల మండలంలో లక్ష్మీ నారాయణపూర్ గ్రామంలో 163 సర్వే నంబర్లు ఉన్న 720 ఎకరాల భూమిని సర్వేయర్లతో పూర్తిస్థాయిలో సర్వే చేపడతామన్నారు సర్వే అనంతరం డిజిటల్ భక్తులను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు సర్వే అనంతరం గ్రామాల్లో సర్వే నంబర్లకు బై నంబర్లు ఉండవని ఒక గ్రామంలో ఒకటి నుంచి వెయ్యి నెంబర్లు కేటాయించేలా రీ సర్వే చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న కొత్త పాస్ పుస్తకాల స్థానంలో డిజిటల్ బుక్కులు వస్తాయన్నారు. ఆర్డీవో అనిత యాలాల తాహాసిల్దార్ గాయత్రి, సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్, సర్పంచ్ నాగమణి, యూత్ ప్రెసిడెంట్ వీరేశం ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బిలిసేవే లక్ష్యం-బాధిత కుటుంబానికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్‌లిబి

**5000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

ప్రజా వాయిస్/రాయపర్తి



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం 'జయరాం తండా (ఖ) గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది లావుడ్యా సుఖ్య ఇటీవల మరణించగా, ఈ రోజు వారి ఇంటి వద్ద వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' తరపున 5000 రూపాయలు'ఆర్థిక సహాయం చేసిన...ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, కర్ర రవీందర్ రెడ్డి, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, పెండోట శివ స్థానిక సర్పంచ్ లావుడ్యా శిల్ప నరేష్ పార్టీ ముఖ్య నాయకులు లావుడ్యా వాసు, శానిదేవా, యాకు, సురేందర్, వచ్చ, లకపతి, తదితరులు పాల్గొన్నారు.




# కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలి: బీఆర్‌టీయూ**

**ప్రజావాయిస్/వికారాబాద్:**
మెడికల్ అండ్ హెల్త్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయడంతో పాటు నెలకు రూ.30 వేల కనీస వేతనం చెల్లించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు టైగర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రేషన్ స్మార్ట్ కార్డు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తాను.**

**గుడికుంట తండా గ్రామ సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్.**

ప్రజా వాయిస్ /పాలకుర్తి /సెప్టెంబర్ 01
పాలకుర్తి: మండలంలోని గుడికుంట తండా గ్రామ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్ మాట్లాడుతూ. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ స్మార్ట్ కార్డు సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో తాజామాజీ ఎంపీటీసీ, సర్పంచ్ బానోత్ యాకుబ్ నాయక్, ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓరుగంటి సతీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ భోజ్యతో పాటు గ్రామ సీనియర్ నాయకులు, మహిళలు, యువజన నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల వేళ రౌడీషీటర్లపై పోలీసుల నజర్.!

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య హెచ్చరిక**



ప్రజా వాయిస్/ రాజేంద్రనగర్:గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో అత్తాపూర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 72 మంది రౌడీషీటర్లు ఉండగా,45 మంది కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉత్సవాల సమయంలో ఎలాంటి నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడవద్దని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు స్పష్టం చేశారు.ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య మాట్లాడుతూ..ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి అవాంఛనీయ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.రౌడీషీటర్లు పోలీస్ స్టేషన్ పరిధి దాటి వెళ్లాల్సి వస్తే సంబంధిత సెక్టార్ ఎస్సైకి ముందస్తుగా సమాచారం ఇచ్చి అనుమతి తీసుకోవాలని ఆదేశించారు.గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీతయ్య కోరారు.కార్యక్రమంలో ఎస్సైలు శ్రీనివాసులు, జయరాజ్,హెడ్ కానిస్టేబుల్ కృష్ణతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి..

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**పాలకుర్తిలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన.**

**ప్రభుత్వ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఓ పి ఎస్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్**

**డిమాండ్ పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. టీ జీ ఈ జె ఎ సి**



ప్రజా వాయిస్ /పాలకుర్తి/సెప్టెంబర్ /01:
పాలకుర్తి : సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినోత్సవంగా పాటిస్తూ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ (ూజూూ)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ (ూూూ)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పాలకుర్తిలో వివిధ శాఖల ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. టి జి ఈ జె ఏ సి ( ౧+జుజీూజ) (తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ) పిలుపు మేరకు భోజన విరామ సమయంలో పాలకుర్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు నష్టం కలిగించే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను తక్షణమే రద్దు చేసి, ఉద్యోగులకు భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని కోరారు.తమ న్యాయమైన ప్రధాన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగ సంఘాల నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో పాలకుర్తి యూనిట్ అధ్యక్షులు బక్క మహేష్, పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం అధ్యక్షులు రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, టి ఎస్ సి పి ఎస్ ఈ యు (ూజూూజుఖ) మండల అధ్యక్షులు శ్రీనివాస్, టి ఆర్ ఈ ఎన్ జి ఏ ( ౧=జుచీ-ఈూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ నాయక్, ఏపీఎం వెంకటేశ్వర్లు, జీపీఓల మండల అధ్యక్షులు రాజయ్య తో పాటు వరుణ్, అనురాధ, అశోక్, ఆంజనేయులు, సువార్త, కర్ణాకర్, యాదగిరి, హైమ, మంజుల, నాగరాజు, నవీన్ తదితరులు, వివిధ శాఖలకు చెందిన సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో జాప్యానికి తావులేదు.. వేగం పెంచాలి

**అర్హులందరికీ సకాలంలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలి - అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**

ప్రజా వాయిస్ తాండూర్/బెల్లంపల్లి
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలములో ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం తాండూర్ మండలంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని ఆయన పరిశీలించారు.మాదారం గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ ప్రక్రియను పరిశీలించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో చేయూత పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మండలంలోని బోయపల్లి ప్రీ-ప్రైమరీ, ప్రాథమిక ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.బోయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియను కూడా పరిశీలించిన ఆయన, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి అంశాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో తహసిల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఆర్ఐ పద్మజ, జీపీఓ పద్మ, సర్పంచ్ సుందిళ్ల శంకరమ్మ, ఉప సర్పంచ్ నల్లుల మహేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# పకడ్బందీగా భూముల రీ సర్వే- కలెక్టర్ హేమంత కేశవ పాటిల్

ప్రజా వాయిస్ సెప్టెంబర్ 01 నాగర్ కర్నూల్
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీగా రీ సర్వేను చేపట్టాలని,రైతుల సమక్షంలోనే కొలతలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,నాగర్ కర్నూల్ జిల్లాలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన భూముల రీ సర్వే పనులను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని మొలచింతలపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అదనపు కలెక్టర్ బి చెన్నయ్య, ఆర్డిఓ బన్సీలాల్ లతో కలిసి కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను పరిశీలించి, అధికారులను సంబంధి భూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా కొలిచి, సంబంధిత వివరాలను పక్కాగా డిజిటలైజ్ చేయాలని, రీ సర్వే ప్రక్రియతో పాటు ప్రతి గ్రామానికి సంబంధించిన డిజిటల్ మ్యాపులను కూడా సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భూముల హద్దులు, విస్తీర్ణం విషయంలో ఎలాంటి తేడాలు లేకుండా అత్యంత జాగ్రత్తగా కొలతలు చేపట్టాలని, ముఖ్యంగా రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ సర్వే ప్రక్రియను పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.మొలచింతలపల్లి గ్రామంలో ప్రస్తుతం 41,954 ఎకరాల 16 గుంటల భూమి విస్తీర్ణం ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రీ సర్వే ద్వారా భూములకు సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను పక్కాగా నమోదు చేసి డిజిటల్ రికార్డులను రూపొందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఏడీ గిరిధర్, తహసీల్దార్ మాధవి, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే ఎత్తివేత హర్షణీయం-ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



ప్రజా వాయిస్ నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 01
కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు సంబంధించి సింగిల్ బెంచ్ విధించిన స్టేను ఎత్తివేస్తూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని నాగర్ కర్నూలు జిల్లా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో కీలకమైనవి. వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అర్హులైన కుటుంబాలకు ఈ పథకాల ద్వారా అందించే ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.స్టే కారణంగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించి ఆర్థిక సాయం అందించాలని అధికారులను ఆదేశించానని అర్హత ఉన్న ఒక్క లబ్ధిదారుడికి కూడా అన్యాయం జరగకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించానని కోర్టు విధించిన స్టేను కొందరు రాజకీయ కోణంలో చూస్తూ, పథకాలు రద్దు అయినట్లుగా ప్రచారం చేయడం సరికాదని న్యాయస్థానం ఇచ్చిన తీర్పును వక్రీకరించి ప్రజల్లో గందరగోళం సృష్టించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నాననిప్రజలకు ఇబ్బందులు కలిగే అంశాలు తలెత్తినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు ఎందుకు అంత సంతోషం కలుగుతుందో అర్థం కావడం లేదని. ప్రజల సంక్షేమం విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని మరోసారి అధికారులకు స్పష్టం చేయడం జరిగిందని. ఆయన తెలిపారు


# సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను అమలు చేయాలి

**- మంథని బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల నిరసన..**

**- 6 డిఏలు, పీఆర్‌సీ విడుదల చేయాలని డిమాండ్**




ప్రజా వాయిస్ మంథని
బాలికల ఉన్నత పాఠశాల మంథనిలో ఉపాధ్యాయులు సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)కు వ్యతిరేకంగా మంగళవారం నిరసన తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో బారులు తీరి సీపీఎస్‌ను తక్షణమే రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దీనితో పాటుగా, ప్రభుత్వం వెంటనే నూతన పీఆర్‌సీ (ూ=జ) ని అమలు చేయాలని, బకాయి పడిన 6 డిఏ (ణూ) లను తక్షణమే విడుదల చేసి ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం విస్మరిస్తే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీపీఎస్ రద్దు చేయాల్సిందే..

## చెన్నూరులో ఉద్యోగుల నిరసన హోరు!

**ప్రజా వాయిస్/చెన్నూరు**

ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, నాటి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనల హోరు మోగింది. టిజిఈ జెఎసి పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా చెన్నూరు మండల కేంద్రంలో ఉద్యోగులు గళమెత్తారు.మంగళవారం ఉదయం నుంచి ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తంచేశారు. అనంతరం మధ్యాహ్న భోజన విరామ సమయంలో చెన్నూరులోని తహసీల్దార్ కార్యాలయం మరియు రెవెన్యూ డివిజన్ కార్యాలయాల ఎదుట టి జి ఈ జె ఎ సి భాగస్వామ్య సంఘాల నేతలు, ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.?ఈ నిరసన కార్యక్రమంలో గౌరవ తహసీల్దార్ ఈ. మల్లికార్జున, డిప్యూటీ తహసీల్దార్ వి. సనత్ కుమార్ తదితర రెవెన్యూ సిబ్బంది, వివిధ సంఘాల నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఓటరు జాబితా సవరణ

## హియరింగ్ ప్రక్రియకు సహకరించాలని కలెక్టర్ ఆదేశం




**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులు జారీ చేసి చేపడుతున్న హియరింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నోటీసులు, రిజిస్టర్లు, ఓటర్ల ధ్రువపత్రాలను ఆమె పరిశీలించారు. నోటీసులు అందుకున్న ఓటర్ల నుండి ధ్రువపత్రాలు స్వీకరించి బూత్ స్థాయి అధికారి యాప్‌లో నమోదు చేయాలని, బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి నోటీసులు అందజేసి రసీదులు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు.అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హియరింగ్ ప్రక్రియకు ఓటర్లు హాజరై ధ్రువపత్రాలు సమర్పించేలా పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించాలని కోరారు. నివాస ధ్రువపత్రాలు తహసీల్దార్ కార్యాలయాల నుండి త్వరగా జారీ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

# మైనారిటీ అభ్యర్థులకు శుభవార్త..ఉచిత కోచింగ్

**ప్రజావాయిస్/వికారాబాద్:**

తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో టీజీ పీఎస్సీ గ్రూప్-1, 2, 3, 4 పరీక్షలకు ఉచిత బేసిక్ జనరల్ స్టడీస్ ఫౌండేషన్ కోచింగ్ అందించనున్నారు. ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన, పార్సీ, బౌద్ధ మైనారిటీ వర్గాలకు చెందిన బీపీఎల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.సెప్టెంబర్ 1 నుంచి 14 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 15 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. మొత్తం 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు ఒరిజినల్ విద్యా ధ్రువపత్రాలు, ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించాలి.హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్‌లో రిజిస్ట్రేషన్ నిర్వహిస్తారు. వివరాలకు 040-23236112, 9059050062 నంబర్లను సంప్రదించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎం. సుధీర్ తెలిపారు.

# దోమకొండ మండల మహిళా సమాఖ్య నూతన పాలకవర్గం ఎన్నిక

**ప్రజా వాయిస్ దోమకొండ, ఆగస్టు 31**



దోమకొండ మండల మహిళా సమాఖ్య 19వ మహాజన సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య నూతన పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎడ్ల రేణుక, కార్యదర్శిగా ముద్దసాని స్వప్న, కోశాధికారిగా పోతుల శారద ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు సమావేశంలో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం జి. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, సీబీఓ ఆడిటర్ రామచంద్ర గౌడ్, సీసీలు వెంకట రాజా గౌడ్, కృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్, అకౌంటెంట్ స్వాతితో పాటు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

# ఆశా డే" నెలవారీ సమీక్షసమావేశం నిర్వహించిన మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్

## ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ 30 ఇళ్లలో జ్వర సర్వే నిర్వహించాలి



**ప్రజా వాయిస్.. వనపర్తి**

వనపర్తి జిల్లాపీపనగండ్ల మండల వైద్యాధికారి డా. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల "ఆశా డే" మరియు నెలవారీ పనితీరు సమీక్షసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలానుగుణ వ్యాధుల నివారణ, డ్రై డే, ఏ ఎల్ ఓ కార్యక్రమాలు, జ్వరాల పర్యవేక్షణ తదితర అంశాలపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఆశా కార్యకర్త ప్రతిరోజూ 30 ఇళ్లలో జ్వర సర్వే నిర్వహించాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రత్యేకంగా 50 ఇళ్లను నిరక్షణ చేయాలని డా. రాజశేఖర్ సూచించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ,,, మండల పరిధిలో జ్వర కేసులను గుర్తించిన వెంటనే తగిన చర్యలు తీసుకునేలా రాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేయాలని, జ్వర బాధితులకు ఆర్ డి కె పరీక్షలు నిర్వహించి, లైన్ లిస్టింగ్ చేయడంతో పాటు పూర్తిగా కోలుకునే వరకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు.అలాగే ఎం సి హెచ్ , ఎన్ సి డి నమోదు, ఎన్ సి డి సందర్శనలు, ప్రసవాలు, ఎన్ సి డి స్క్రీనింగ్, సకాలంలో రిఫరల్, చికిత్స పాటింపు, ప్రతిరోజు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలోఆయుష్ వైద్యులు హేమవర్ధన్, శ్వేత, కరుణాశ్రీ, కవిత, మౌనిక, పి హెచ్ ఎన్ సునాధా, సూపర్వైజర్లు కళమ్మ, విజయకుమారి, డి ఈ ఓ రాఘవేందర్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

## మండపాలకు తప్పనిసరిగా అనుమతులు..
## నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు
## భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్




**ప్రజా వాయిస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గణేష్ మండపాన్ని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, విద్యుత్, మైక్ ఏర్పాట్లకు సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి రూట్‌మ్యాప్ సిద్ధం చేసి, అవసరమైన రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని, వాహనాలకు రవాణాశాఖ ధ్రువీకరణ ఉండాలని తెలిపారు. మండపాల వద్ద తగిన బందోబస్తు, నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని ఎస్పీ రోహిత్‌రాజు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను ప్రోత్సహించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు.

# ఆర్జీ-3, అడ్రియాల ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాల వెల్లడి

**ప్రజా వాయిస్ రామగిరి**




ఆర్జీ-3, అడ్రియాల ఏరియాల ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను జీఎంలు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు మంగళవారం వెల్లడించారు. ఆర్జీ-3 జీఎం మధుసూదన్ మాట్లాడుతూ.. ఆగస్టులో 2.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.79 లక్షల టన్నుల (78%) బొగ్గు ఉత్పత్తి చేసి, 4.69 లక్షల టన్నులు రవాణా చేశామన్నారు. **OCP-1 ýË 343%, OCP-2** లో 38% ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు. వర్షాల వల్ల ఉత్పత్తికి అంతరాయం కలిగినా, భద్రతతో లక్ష్యాలు సాధించాలని కోరారు. అడ్రియాల జీఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 15,300 టన్నుల లక్ష్యానికి గాను 14,576 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామన్నారు. 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పూర్తి చేసి 145 చాకులను బయటకు తీశామని, త్వరలో 4వ ప్యానల్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. విధులకు గైర్హాజరు కావద్దని సూచించారు. సమావేశంలో అధికారులు రామ్మోహన్, సత్యనారాయణ, ఉదయ భాస్కర్, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.



# సవర్‌కేడలో సైడ్ డ్రెయిన్ నిర్మాణానికి నిధుల కోసం వినతి

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరామేరి మండలం సవర్‌కేడ గ్రామపంచాయతీలో సైడ్ డ్రెయిన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వివరించగా, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని శ్యామ్ నాయక్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తులసి రామ్, సీనియర్ నాయకుడు నిజాం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ..

## ఆదివాసి బిడ్డకు న్యాయం చేయాలని డిమాండ్



**ప్రజా వాయిస్ బెజ్జూర్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం సోమిని గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసి బాలిక శిరీషపై జరిగిన ఘటనను ఆదివాసి విద్యార్థి సంఘం బెజ్జూర్ మండల అధ్యక్షుడు తొర్రెం ప్రశాంత్ దొర తీవ్రంగా ఖండించారు. అగ్రవర్ణాలకు ఒక న్యాయం, ఆదివాసీలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ఇంతటి ఘటన జరిగినా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సంఘాలు స్పందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.వరంగల్‌లో ఆసిడ్ దాడి కేసులో, హైదరాబాద్ దిశ కేసులో నిందితులను పోలీసులు ఎన్‌కౌంటర్ చేసిన తీరులోనే ఈ ఘటనలో నిందితుడిని కూడా ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఘటనపై నిష్పక్షపాతంగా, వేగంగా విచారణ జరిపించి నిందితులకు కఠినమైన శిక్ష విధించాలని కోరారు. ఆదివాసి బిడ్డకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనికొఅకు అందరూ సహరించండి సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్

- పార్టీలు ముఖ్యం కాదు ప్రజల అవసరాల కోసం ముందుకు వెళదాం
- పార్టీలకు అతీతంగా చేతులు అందించండి తెలకపల్లి చరిత్రను తిరగరాద్దాం



**ప్రజా వాయిస్ తెలకపల్లి సెప్టెంబర్ 01**

తెలకపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద కాలువ(కట్టు కాలువ) సుందరీకరణ పనులను మంగళవారం ఉదయం తెల్కపల్లి గ్రామ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది అనంతరం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ధ్యేయంగా తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో స్థానిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం కొరకు తాను పూనుకున్నట్లుగా గ్రామ ప్రజలు అందరూ తోడ్పాటుతో మరియు ప్రత్యేక అభివృద్ధి నిధుల చేత ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నానని ఆయన తెలిపారు కనుక పట్టణ ప్రజలందరూ పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి మన మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్క సమస్యపై మనం పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లడానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు మరియు వార్డు మెంబర్ల సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య ,వార్డు సభ్యులు మక్సుద్ సొంటె మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొకురాల బాలాగౌడ్, కొమ్ము పర్వతాలు , యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము ఆనంద్ కొమ్ము అనిల్ కుమార్ వాటర్ శివ. జిప్ శ్రీను ,కటిక శ్రీను.ఫరీద్.జిలానీ బారిగారి.లక్ష్మణ్ బాలస్వామి శ్రీకాంత్ గ్రామ యువకులు పాల్గొన్నారు